# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**



8 పేజీలో

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

జిల్లాలో రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల జిల్లాలోని ఒక మండలానికి చెందిన వ్యక్తికి తెలియని అమ్మాయి నెంబర్ డిపితో పార్ట్‌టైం కావాలా అనే మెసేజ్ వచ్చింది దానికి బాధితుడు సరే




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 16, మే 2024 8 పేజీలు




2 లో..

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*


తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు ముగిసిపోవడంతో ఇప్పుడు అందరి దృష్టి పట్టుభద్రుల ఉపఎన్నికపై పడింది. ఇంతకుముందు ఎమ్మెల్సీగా చేసిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇటీవల జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలవడంతో ఆయన పట్టుభద్రుల ఎమ్మెల్సీకి రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఈనెల 27న నిర్వహిస్తున్నారు. దీంతో వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎన్నికలపై అన్ని పార్టీలు

# పట్టభద్రులపై పట్టు

# ఎవరిదో ?



- గులాబీ పార్టీలో గుబులు
- కారులో 'రాకేష్' రగడ
- కాంగ్రెస్‌పై నిరుద్యోగుల గుస్సా
- 'తీన్మార్' పై ప్రభావం
- గతంలోనే ఓటమి చెందిన 'గుజ్జుల'
- ఈసారి కమలం వికసించేనా ?
- ఆసక్తికరంగా ఎమ్మెల్సీ బైపోల్
- బరిలో 52 మంది
- ఈనెల 27న ఓటింగ్..
- జూన్ 5న కౌటింగ్



ఫోకస్ పెట్టాయి. నామినేషన్ ఉపసంహరణ కూడా సోమవారంతో ముగిసింది. 11 మంది విత్ డ్రా చేసుకోవడంతో మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ప్రస్తుతమున్న 12 జిల్లాల పరిధిలో మొత్తం 605 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ తరుఫున తీన్మార్ మల్లన్న, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ తరుఫున ఏనుగల రాకేష్‌రెడ్డి బరిలో ఉన్నారు. 4.63లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరు ఎవరికి పట్టం కట్టబోతున్నారు. అంతిమంగా గెలిచి నిలిచేదెవరు ? అనేది ఆసక్తిగా మరింది.

**గులాబీ క్యాడర్ నారాజ్..**

పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన వారికి కాదని కేవలం ఏడు నెలల కింద బీఆర్ఎస్‌లో చేరిన ఏనుగల రాకేష్‌రెడ్డికి టికెట్ ఇవ్వడం పార్టీ క్యాడర్ నారాజ్‌గా ఉన్నట్లు గుసగుసలు వినపడుతున్నాయి. ఉద్యమాల గడ్డ ఓరుగల్లులో బీఆర్ఎస్‌కు ఆదినుంచి అండగా నిలిచిన ఉద్యమ నాయకులకు కాదని రాకేష్‌రెడ్డికి కేటాయించడంతో పార్టీలో అసంతృప్తి జ్వాలాలు రగులుతున్నాయి. కేయూ జేఏసీ నాయకుడు, వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవారెడ్డి, విద్యా సంస్థల అధిపతి, కూడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్‌లు ఎమ్మెల్సీ టికెట్ ఆశించారు. వీరిలో ఒక్కరికి టికెట్ ఇవ్వాలని జిల్లాకు చెందిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు అధినేత కేసీఆర్‌కు కూడా చూసించారని



- అడవిలో జరిగిన పైశాచిక దుర్ఘటనపై ప్రజలు కన్నెర్ర
- దగ్గరి పరిచయం ఉన్న వ్యక్తులే నమ్మించి హత్యకు పాల్పడ్డారా ?
- శోకసంద్రమైన కుటుంబసభ్యులు రోదనలు
- హంతకుల కోసం గాలిస్తున్న పోలీసులు

వివరాలు 8 లో..



# అంగన్‌వాడీ టీచర్ దారుణ హత్య

**జిల్లాలోనే సంచలనం అయిన అంగన్‌వాడీ టీచర్**

*మేడారం, ప్రభాతవార్త :*

ప్రాథమిక స్థాయిలోని పిల్లలకు విద్యా బుద్దులు నేర్పించి విద్యావంతులను చేసేందుకు పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్ దారుణహత్యకు గురైంది. పోలీసులు, తునికాకు కూలీలు తెలిపిన వివరాల ప్రకారం ... తాడ్వాయి నుంచి బీరెల్లి రంగాపురం వెళ్ళే రోడ్డుకు నీళ్ళ వాగు వద్ద అంగన్‌వాడీ టీచర్ సుజాత మృతదేహం పడి ఉంది.

# ఎంఎల్‌సి ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయాలి



8పేజీలో

**కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

ఈ నెల 27న నిర్వహించే నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసుకొని ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావాలని అడిషనల్ సీఈవో లోకేష్‌కుమార్ అన్నారు. బుధవారం జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌తో కలసి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయా జిల్లాల కలెక్టర్‌లతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు తమతమ జిల్లాలోని బ్యాలెట్ బాక్సులను తయారుచేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉంటుందని రోజువారి నివేదికలు ఎప్పటికప్పుడు పంపాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలో

# పట్టభద్రులపై పట్టు ఎవరిదో ?

మొదటి పేజీ తరువాయి :

కూడా చూసించారని తెలిసింది. వీరిని కాదని కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడి, రెండు సార్లు ఎమ్మెల్సీగా గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి పట్టు బట్టి రాకేష్‌రెడ్డికి టికెట్ ఇప్పించినట్లు గులాబీ శ్రేణులు అను కుంటున్నారు. దీంతో ఆశావహులకు టికెట్ దక్కకపోవడంతో వారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇటీవలనే బీఆర్ఎస్‌లో చేరిని రాకేష్‌రెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వడంతో గులాబీ పార్టీలో అసంతృప్తికి ఆజ్యం పోసింది.

**'తీన్మార్' కొట్టెనా..?**

ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను ఖరారు చేసింది. 2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీచేసిన తీన్మార్ మల్లన్న గట్టి పోటీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించగా, స్వల్ప ఓట్ల తేడాతో తీన్మార్ మల్లన్న ద్వితీయ స్థానంలో నిలిచారు. కానీ, నిరుద్యోగ యువత, విద్యార్థులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో వారు కొంత ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. వరుస ఎన్నికలు రావడంతో హామీలను నెరవేర్చలేకపోయామని కాంగ్రెస్ వారు చెబుతున్నా..ఇది ఎంత వరకు ఉప ఎన్నికలపై ప్రభావం చూపుతుందో చూడాలి.

**మూడో సారి ముచ్చటగా 'గుజ్జుల'**

గతంలో రెండు సార్లు ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందిన గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి ముచ్చటగా మూడో సారి కూడా ఆయనకే టికెట్ కేటాయించింది. ఈ సారి ఎట్టి పరిస్థితిలో గెలిచి బోణీ కొట్టాలని బీజేపీ అధిష్ఠానం పావులు కదుపుతోంది. ఈ ఆసక్తికరమైన త్రిముఖ పోటీల్లో మూడు జిల్లాలోని పట్టభద్రులు వీరులో ఎవరికి పట్టం కట్టబోతున్నారో చూడాలి.

## వరి కొయ్యలను తగల పెట్టవద్దు

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*



వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక ప్రమాదాలు సంభవించడమే కాకుండా ఆస్తి, ప్రాణ నష్టంతో పాటు పర్యావరణ ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని, అందుకే వరి కొయ్యలను తగలపెట్టవద్దని వ్యవసాయ అధికారి ప్రణీత, ఏఈవో శ్రీదేవి లు రైతులకు తెలిపారు. బుధవారం బోయినిపల్లి మండల గ్రామాలలో వ్యవసాయ అధికారి ప్రణీత, ఏఈవో శ్రీదేవి రైతులతో మాట్లాడుతూ.... వరి కొయ్యలను కాల్చడం వల్ల భూమి సారాన్ని కోల్పోవడంతో పాటు పంట దిగుబడి తగ్గుతుందని, అలాగే ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని, పొలాన్ని కలియదున్నితేనే పంటలకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. గతంలో వరి పంటను కొడవళ్ళతో మొదళ్ళ దాకా కోసేవారని, అంతేకాకుండా పశువులు ఎక్కువగా ఉండడంతో గడ్డిని కుప్పలు కుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసేవారని, అయితే ప్రస్తుతం సాగు విధానంలో అనేక మార్పులు రావడం, పశువుల సంఖ్య తగ్గిపోవడంతో యంత్రాలను విరివిగా వినియోస్తున్నారని అన్నారు. మిషన్ తో హార్వేస్టింగ్ చేసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు మిగిలిపోతున్నాయని, అవసరమున్న రైతులు కొంత గడ్డిని కోసి తీసుకొచ్చుకుని మిగిలిన దానిని అక్కడే వదిలేస్తున్నారని, దీంతో దున్నే సమయంలో నాగళ్ళకు అడ్డుగా వస్తున్నాయని, రైతులు వరికొయ్యలతో పాటు గడ్డిని కూడా కాలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దీనివల్ల అధిక నష్టాలు వచ్చే అవకాశ ముందని, ఎట్టి పరిస్థితుల్లోను వరి కొయ్యలను తగులబెట్టవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## అలయన్స్ క్లబ్ డిస్టిక్ 137ఏ గవర్నింగ్ బాడి ఇన్స్టలేషన్ సన్నాహక సమావేశం

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137/ఏ గవర్నింగ్ బాడీ ఇన్స్టలేషన్ సన్నాహక సమావేశం బుధవారం ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో భాగంగా కొత్తగా ఏర్పాటు కాబడిన శ్రీనగర్ కాలనీ క్లబ్, సరస్వతి నగర్ క్లబ్‌ల సభ్యులకు పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఈనెల 19వ తేదీన క్లబ్ ఇన్స్టలేషన్, పీఎస్‌టీ ట్రైనింగ్ మెర్లో సెరిమనిలను నిర్వహించుటకు వేదికగా అచీవర్ పాఠశాలను ఎంపిక చేస్తూ ఆమోదించడం జరిగిందని, ఈ కార్యక్రమం ఈనెల 19వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోల అన్నా రెడ్డి, ఈద కుమార స్వామి, గాలిపల్లి నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ చెర్మాల వెంకటేశ్వర్లు, విడిజీ-1 శ్రీనివాస్ గాంధీ, విడిజి -2 కొంజర్ల మహేష్, ఎస్ఎల్‌వి ప్రసాద్, విద్యాసాగర్ రెడ్డి, సోమారపు వెంకటేశ్వర్లు, పూలాల శ్యామ్, డి.రేణుక, కన్నాంబ, నాజీయ, పూసల విశ్వముక చారి, కుంతల శ్రీనివాస్ నాగరాజు, శ్రీనాథ్, రామచంద్రం, సత్తయ్య చారి, హనుమండ్లు, భాస్కట్ రెడ్డి, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రసమయి జన్మదిన వేడుకలు

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని జివిఆర్ నివాసంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు పాల్గొని కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పదేళ్ల పాలనలో నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషిచేశారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచిన గొప్ప వ్యక్తి కొనియాడారు. రసమయి బాలకిషన్ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మండల టీఆర్ఎస్ నాయకులు పిట్టల మధు, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, గోపు ఈశ్వర్‌రెడ్డి, రామంచ గోపాల్‌రెడ్డి, అడప శ్రీనివాస్, దండబోయిన శేఖర్, నామాల శ్రీనివాస్, అమృల్లాఖాన్, సంపత్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్ళి ప్రమాదవశాత్తు యువకుడు మృతి

*ఓదెల, ప్రభాత వార్త:*

సరదగా తోటి మిత్రులతో ఈతకు వెళ్ళి ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందిన ఘటన ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... ఓదెల మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన దొడ్డిపల్లి అరవింద్(19) బుధవారం ఈత నేర్చుకోవడానికి తోటి మిత్రులతో కలిసి వ్యవసాయ బావిలో ఈతకు వెళ్ళాడు. ఈత ముగించుకొని వస్తున్నసమయంలో కాళ్ళకు అంటిన మట్టిని శుభ్రం చేసుకుందామని తిరిగి బావి దగ్గరకు వెళ్ళగా కాలుజారి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. కాగా అరవింద్ ఓదెల ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పూర్తి చేసుకున్నాడు. అరవింద్ మృతితో గ్రామంలో విషాధ ఛాయాలు అలుముకున్నాయి. కుమారుడు మృతి చెందంతో తండ్రి కుమారస్వామి, తల్లి రోధించడం చూసి గ్రామంలోని ప్రజలు కన్నీతి పర్యంతమయ్యారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పోత్కపల్లి ఎస్ఐ జి. అశోక్ రెడ్డి తెలిపారు.

## శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి

*ఓదెల, ప్రభాత వార్త:*

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. బుధవారం జాతర దినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ మల్లిఖార్జున స్వామి ని దర్శనం నిమిత్తం శ్రీ స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, పట్నాలు, బోనాలు, పుట్టువెంట్రుకలు, కోడేను కట్టుట మొదలగు మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని కోరుకోగానే



కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లిఖార్జున స్వామి దేవుడని భక్తుల నమ్మకం. భక్తులకు ఎలాంటి అసౌక ర్యాలు జరగకుండా ఆలయ ఈవో బి. సదయ్య, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమార స్వామి తగు ఏర్పాట్లు చేశారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించండి

### -బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్-నల్లగొండ-ఖమ్మం గ్రాడ్యుయేట్ల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ ఆధ్వర్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కోర్టులో న్యాయవాదులు కలిసి ప్రచారం నిర్వహించి మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపికి వేసి ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. తనని గెలిపిస్తే పట్టభద్రుల, నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతానని తెలియజేశారు. ఈ యొక్క ప్రచార కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అద్యక్షులు మాతంగి రమేష్‌బాబు, బిజెపి రాష్ట్ర నాయకులు రావు అమరేందర్‌రెడినడ, లీగల్‌సెల్ న్యాయవాదులు సీ.విద్యాసాగర్‌రెడ్డి, సంసాని సునీల్, అల్లం నాగరాజు, జువ్వాడి నర్సింగరావు, కొత్త రవి, సంజీవరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించిన ప్రత్యేక అధికారి..

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*

తిమ్మాపూర్ మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులను మండల ప్రత్యేక అధికారిజిల్లా పంచాయతీ అధికారీ రవిందర్ బుదవారం తిమ్మాపూర్,రామక్రిష్ణ కాలనీ గ్రామాల్లో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీడిఒ,అసిస్టెంట్ ఇంజనీర్ పంచాయతీ రాజ్,స్కూల్ హెడ్మాష్టార్స్‌కు,గ్రామ సమైఖ్య అద్యక్షురాళ్లకు పనులు చేసే విధానంపై సలహాలు సూచనలు జారీ చేశారు.ప్రభుత్వ నిబందనల మేరకు పనులు నిర్వహించి వెంటనే రికార్డు చేసి అందుబాటులో ఉన్ననిధుల ద్వారా వెంటనే చెల్లింపులు చేయాలని అదికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిద శాఖల అధికారులు,కార్యదర్శులు,విఓలు తదితరులుఎపాల్గొన్నారు..

## మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*

మానకొండూర్ మాజీఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలు మండలంలోని రేణికుంట గ్రామంలో మాజీ కరీంనగర్ మార్కెట్ కమీటి చైర్మన్ ఎలుక అనితా అంజనేయులు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేకు కోసీ ,స్వీట్లు పంచారు. అనంతరం గ్రామంలోని అనుమాన్ మాలవేసుకున్న భక్తులకు అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి ఎలుక అంజనేయులు,గోనేల భూమయ్య, దేవేందర్ రెడ్డి,బొంగాని రమేష్ గౌడ్,కర్ర అనిల్,భీరం మహేశ్వరీ,తమ్మనవేణి శ్రీనివాస్,జెల్ల సాయి,తదితరులు పాల్లోన్నారు.

## డీజిల్ ట్యాంక్ బోల్తా ఒకరు మృతి ఏడుగురికి గాయాలు

*శంకరపట్నం, ప్రభాత వార్త:*



శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామంలో కరీంనగర్ - వరంగల్ రహదారిపై బుధవారం డీజిల్ ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందగా.... ఏడుగురి కి గాయాలు అయ్యాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..... కరీంనగర్ - వరంగల్ రహదారిపై డీజిల్ ట్యాంకర్ అతివేగంతో డ్రైవర్ అప్రమత్తం వల్ల బస్ స్టాప్ లో బస్సు కొరకు వేచి ఉన్న ఏడుగురు వ్యక్తుల పైకి వేగంతో దూసుకువచ్చి బోల్తా పడిందని, ఈ సంఘటనలో ఒకరు మృతి చెందగా, వెంగళ కనకమ్మ, ఆడెపు మౌనిక, శరీరపు ప్రకాష్, మంద రాజమ్మ, తాడిచెర్ల సంపత్, ఉప్పరి మధు, ఆడెపు లాస్య గాయాలు అయితే ఆసుపత్రికి 108 వాహనంలో తరలించామని తెలిపారు. కాగా తాడికల్ గ్రామానికి చెందిన పూదరి శ్రీనివాస్(45) మృతి చెందగా పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ఆసుపత్రికి తరలించారు.

# ఉపాధ్యాయులపై దాడి సరైనది కాదు

## పి.ఆర్.టి.యు మండల అధ్యక్షుడు అచ్చ సుదర్శన్

*నడికూడ,(ప్రభాతవార్త):*

ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు ఏంకరేతిన టిఏ,డిఏ చెల్లించాలని అడిగిన ందుకు పోలీసులతో లాఠీచార్జీ చేయించడం సరైంది కాదని పీఆర్టియు నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్ అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని పిఒ,ఎపిలకు రోజుకు రూ.600,ఓపిలకు రూ.400 రాష్ట్ర ప్రభుత్వం జీఓనెం.691 ఈ నెల 11న విడుదల చేసింది.ఆ ఉత్తర్వుల ప్రకారమే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజక వర్గాల్లో పిఒ,ఎపిలకు రూ.3150 చెల్లించగా,నారాయణ్ఖేడ్‌లో రూ.2400 మాత్రమే ఇచ్చారు.ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు విరుద్ధంగా సంగారెడ్డి జిల్లాలోని ఐదు అసెంబ్లీ సిగ్మెంట్లలో తక్కువ పారితోషికం చెల్లించడం సరైనది కాదని అన్నారు.ఒకే పార్లమెంట్ నియోజక వర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు ఉపాధ్యాయులు,ఉద్యోగులపై విచక్షణ రహితంగా లాఠీ చార్జీ చేసి ఉపాధ్యాయులను గాయపరిచారు.ఒక ముందు ఇలాంటి సంఘటనలు ఎపుడు ఎక్కడ జరగకుండా అదేవిదంగా ఎలక్షన్ అయిన రోజునే ఎన్నికల్లో పాల్గొన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్స్ ఇప్పించే విదంగా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు.




# బిల్లులు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది

*-మాజీ సర్పంచ్ ఊర రవిందర్‌రావు*

నడికూడ,(ప్రభాతవార్త): గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంలో సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని నడికూడ మండల కేంద్రం మాజీ సర్పంచ్ ఊర రవిందర్‌రావు ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనఊరు మనబడి కార్యక్రమానికి నడికూడ మండల కేంద్రంలోని జెడ్‌పిఎస్ఎస్,ఎంపిపిఎస్ స్కూల్స్ సెలెక్ట్ అయ్యాయని అందులో ఎలక్ట్రిషియన్,క్లాస్‌రూం రిపేర్,డైనింగ్ హాల్, టాయిలెట్స్,కాంపౌండ్స్ పనులకు నిదులు మంజూరు కాగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ అధికారులు సర్పంచ్‌లచే పనులు చేపించి వీటికి సంబందించి రికార్డు చేసి గత ఆగష్టులో ఎఫ్‌టిఓ జనరేట్ చేయడం జరిగిందన్నారు.చేసిన పనులకు రికార్డు చేసి ఆన్‌లైన్ చేసిన వాటికి ఈ.జీ.ఎస్ నిదులు రావడం జరుగుతుంది కాని రాష్ట్ర ప్రభుత్వం నిదులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు.గత సర్పంచ్‌లు అప్పులు తెచ్చి అధికారులను నమ్మి పనులు చేయడం జరిగిందన్నారు.వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి బిల్లులు వచ్చేలా చూడాలని ఆయన కోరారు.

# ఎన్నికల విధుల్లో గాయపడిన ఉపాధ్యాయుడు

## మధు కుమార్‌కు మెరుగైన చికిత్స అందించాలి
## ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు శిరుప సతీష్ కుమార్
## ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్

*ములుగు, మే 15, (ప్రభాతవార్త) :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బుర్గుపేట ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ కొత్తగూడెం భద్రాద్రి జిల్లాలో ఎన్నికల విధుల్లో ఉండి బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న పోరిక మధు కుమార్‌కు ఎక్స్‌గ్రేషియా చెల్లించి మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్టీయు ములుగు జిల్లా శాఖ పక్షాన కలెక్టర్ ఇలా త్రిపాఠికి ప్రాతినిధ్యం చేస్తూ కలెక్టర్ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ల మధుసూదన్‌లు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో




ఎస్టీయు జిల్లా కార్యవర్గ సభ్యులు పోరిక మోహన్ లాల్, మూడ్ కసన్ సింగ్, బంజార ఉద్యోగ సంఘం నాయకులు సునీల్, సర్వన్ కుమార్, సారయ్య నాయక్, సోమా నాయక్, జయరాం, రఘురాం, నరేందర్, లావుడియా రమేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్ గుత్తికోయ గూడెంలో పిడుగు పాటుకు ఆవు దూడ మృతి

*వెంకటాపూర్, మే 15, (ప్రభాతవార్త) :*



వెంకటాపూర్ మండలం లింగాపూర్ గ్రామ శివారులోని గుత్తికోయ గూడెంలో మంగళవారం పిడుగు పాటుకు లేగ దూడ మృతి చెందింది. సాయంత్రం కురిసిన వర్షానికి ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగు పశువులపై పడి అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన లేగ దూడ సుమారు రూ. 50 వేలు విలువ చేస్తుందని గ్రామస్థులు తెలిపారు. జీవనోపాధికి ఎంతగానో ఉపయోగ పడే లేగ దూడ మృతి చెందడంతో గుత్తికోయ భీమా ఆర్థికంగా నష్టపోయారు. ఈ సంఘటనను మంత్రి సీతక్క దృష్టికి తీసుకుపోయి ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కారం సతీష్ ఈ సందర్భంగా తెలిపారు.

# రైతుల ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండీ.అమ్జద్ పాషా

*ములుగు, మే 15, (ప్రభాతవార్త) :*

ములుగు మండలంలోని జగ్గన్నపేట, మదనపల్లి, జంగాలపల్లి గ్రామాలలోని రైతుల ధాన్యం సెంటర్లను సిపిఐ పార్టీ బృందం బుధవారం సందర్శించారు. అనంతరం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓకు మరియు పౌరసరఫరాల డిఎం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ. అమ్జద్ పాషా మాట్లాడుతూ ములుగు జిల్లాలో రైతుల ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు గత 15 రోజులుగా ధాన్యం ఆరబోసి రైతులు నానా రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ సందర్భంలో అకాల



వర్షాలు కురిసి రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కలిగించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల రాజు, బి. నారాయణ సింగ్, జి. రమేష్, రైతులు శ్రీనివాస్, వెంకటయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

# రైతుల ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండీ.అమ్జద్ పాషా

*ములుగు, మే 15, (ప్రభాతవార్త) :*

ములుగు మండలంలోని జగ్గన్నపేట, మదనపల్లి, జంగాలపల్లి గ్రామాలలోని రైతుల ధాన్యం సెంటర్లను సిపిఐ పార్టీ బృందం బుధవారం సందర్శించారు. అనంతరం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓకు మరియు పౌరసరఫరాల డిఎం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ. అమ్జద్ పాషా మాట్లాడుతూ ములుగు జిల్లాలో రైతుల ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు గత 15 రోజులుగా ధాన్యం ఆరబోసి రైతులు నానా రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ సందర్భంలో అకాల వర్షాలు కురిసి రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కలిగించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల రాజు, బి. నారాయణ సింగ్, జి. రమేష్, రైతులు శ్రీనివాస్, వెంకటయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

# పేదల సమస్యలు పరిష్కారమే ఎన్‌హెచ్‌ఆర్‌సీ లక్ష్యం

## అవినీతి అంతమొందించడానికి కృషి
## ప్రజలకు ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్‌సీ వారధి
## స్వతంత్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సత్యనారాయణ
## ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య

*ములుగు, మే 15, (ప్రభాతవార్త) :*

పేద ప్రజల సమస్యల పరిష్కరించేందుకు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జాతీయ మానవ హక్కుల కమిటీ పనిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఎన్‌హెచ్‌ఆర్సీ ములుగు జిల్లా కమిటీ కార్యాలయం జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు 10 మండలాల కమిటీల నాయకులతో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బలమైన లీగల్ ప్రొసీజర్, ప్రోటోకాల్ సిస్టంతో ప్రజలకు న్యాయం చేసేందుకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించడం, ప్రభుత్వ ధనాన్ని కాపాడడమే మా సంస్థ ప్రధాన ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ములుగు జిల్లా ప్రజల దీవెనలతో రాష్ట్ర కమిటీ లతో పాటు 33 జిల్లాల కమిటీలను విజయవంతంగా పూర్తి చేశామని వివరించారు. చట్ట సభల్లో మేధావులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ తమ సంస్థ తరపున పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పూజారి సత్యనారాయణ ను బరిలో నిలిపామని ఆయన తెలిపారు. ములుగు జిల్లా నుంచి పట్టభద్రులు అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ, కుంట ఏడుకొండలు, జి. సంజీవ, వేణురెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్పుల కృష్ణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నికల కన్వీనర్ కొడిపాక రవి, మండల కమిటీ అధ్యక్షులు తాళ్లూరి మధుకర్, ఆలం శ్రీను, గోపు స్వరాజ్యలక్ష్మీ, గోగు కవిరాజు, కంచు కుమారస్వామి, సంగ శివయ్య, పద్మ, గంగయ్య, సోషల్ మీడియా ఇంచార్జీ కత్తుల రమేష్, ఒరుగంటి కుమారస్వామి, ములుగు టౌన్ ప్రధాన కార్యదర్శి బలుగురు జనార్ధన్, పది మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీల కన్వీనర్లు, ఉపాధ్యాయ, ఐక్య ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు తగిన రెమ్యునరేషన్ అందించాలి

**-వివిధ ఉపాధ్యాయ సంఘాల డిమాండ్**

మహబూబాబాద్,మే15,(ప్రభాతవార్త)

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులందరికి తగిన రెమ్యునరేషన్ ఇవ్వాలని జిల్లా పిఆర్‌టియు అధ్యక్షుడు సంకా బద్రినారాయణ కోరారు. బుధవారం వివిధ సంఘాల నాయకులతో కలిసి జిల్లా కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2024సాధారణ ఎన్నికల్లో విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు పివో, ఏపివోలకు రూ.3150 ఇవ్వాల్సి ఉండగా మహబూబాబాద్ జిల్లాలో మాత్రం 2550మాత్రమే చెల్లించారన్నారు. ఏపివోలకు రూ.1750చెల్లించాల్సి ఉండగా 1350మాత్రమే చెల్లించా రన్నారు. ఇతర జిల్లాల్లో ఎన్నికల కమిషన్ ఉత్తర్వులను అనుసరించి



సరైన మొత్తాన్ని చెల్లించారని మహబూబాబాద్‌జిల్లాలో మాత్రం తక్కువ రెమ్యునరేషన్‌ను చెల్లించారన్నారు. వెంటనే అధికారులు పునరాలోచించి ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల ప్రకారం రెమ్యునరేషన్ చెల్లించాలని అదేవిధంగా నాలుగు రోజుల విధులకు సంబంధించి డ్యూటీ సర్టిఫికేట్స్ ఇప్పించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ దారుణ హత్య...!

మొదటి పేజీ తరువాయి :

తునికాకు సేకరణలో భాగంగా గంగారం గ్రామస్తులు తునికాకు సేకరణ కోసం నీళ్లవాగు గుట్ట అవతలికి వెళ్లారు. ఆకు సేకరిస్తున్న క్రమంలో నీళ్ల వాగులోకి దిగారు. వాళ్ళ ఎదుటనే మహిళ మృతదేహం కనిపించింది. మహిళలు చూసి ఆశ్చర్యపోయి వాగులో ఉన్న మృతదేహం ఉందని మగవాళ్ళకు చెప్పారు. దీంతో అందరూ కలిసి మృతదేహం వద్దకు వచ్చి చూశారు. నిజం కావడంతో ఈ విషయాన్ని తాడ్వాయి పోలీసులకు సమాచారం అందించారు. అదేవిధంగా ఏటూరు నాగారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామంలోని కుటుంబ సభ్యులకు సైతం తెలిపారు. విషయం అంతా దావణంలా వ్యాపించింది. కాటాపురం చుట్టుపక్కల గ్రామాలలో వ్యాపించడంతో తెలిపిన వారంతో నీళ్ల వాగు వద్దకు వచ్చారు. అప్పటికే అటవీ పోలీసులు చేరుకున్నారు. వాగులో మృతదేహాన్ని పరిశీలించారు. వాగులో పడుకుని ఉండగా గొంతు నులిమి హత్య చేసినట్లు







తెలుస్తుందని, అంతేకాకుండా గొంతు నులిమే సమయంలో కాళ్ళు పట్టుకుని దగ్గరకు వత్తినట్లు కనిపిస్తుందని పోలీసులు తెలిపారు. మృతదేహం పక్కన పొడవాటి నీళ్ళ బాటిల్ సైతం కనిపిస్తుందని అన్నారు. అంతేకాకుండా మృతురాలు కాటాపురంలోని మూడవ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తుంది. 35 సంవత్సరాల కాలంగా టీచర్‌గా చేస్తూ చినబోయినపల్లి నుంచి కాటాపురంకు రోజు అప్‌డౌన్ చేస్తుంది. ప్రతి రోజు ఉదయం స్వగ్రామం నుంచి 8 గంటలకు బయలుదేరి తాడ్వాయికు చేరుకుని అక్కడి నుంచి బస్సు ఎక్కి కాటాపురం చేరుకుంటుంది. అంగన్‌వాడీ విధులు ముగియగానే మళ్ళీ మధ్యాహ్నం బస్సుకు తాడ్వాయికు వెళ్ళేది. ఈ క్రమంలో మంగళవారం రోజున అంగన్‌వాడీ విధులు ముగిసే సరికి ఆలస్యం అయింది. బస్టాండ్‌కు వెళ్ళే లోగా బస్సు వెళిపోయినట్లు కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపారు. తెలిసిన వారి బైక్‌పై వచ్చిందా ...? లేక మరేదైనా వాహనంపై వస్తున్న క్రమంలో నీళ్ళ వాగు వద్ద ఈ సంఘటన జరగడం అనుమానాలకు తావిస్తుందని అన్నారు. అంతేకాకుండా తన మెడలోని పుస్తెలతాడు, వెంబటి గల బ్యాగ్ సైతం, మొబైల్ కనిపించకపోవడంపై హత్య చేసిన దుండగులే పట్టుకెళ్లవచ్చునని కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపారు. ఇదిలా ఉండగా మృతురాలికి కొడుకు, కూతురు, సోదరులు, సోదరి, తల్లి సంఘటన స్థలానికి చేరుకుని రోధించసాగారు. ఎండలో వెళ్ళవద్దని సుజాతకు తాము పదే పదే చెప్పిందే చెప్పగా ఇవాళ ఒకరోజు మాత్రమే వెళ్తున్నానని, రేపటి నుంచి వెళ్ళనని చెప్పినట్లు రోధించసాగారు. మరుసటి రోజు తన బిడ్డ శవమై వాగులో కనిపించిందని లభోదిభోమని గుండెలు బాధుకున్నారు. అంతేకాకుండా 35 సంవత్సరాలకు పైగా కాటాపూర్‌లోనే అంగన్‌వాడీ వృత్తి చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు నోట్లో నాలుక వలే మెదిలేదని అన్నారు. సుజాతను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, మరెవ్వరికి ఇలాంటి సంఘటన జరగకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబసభ్యులు కోరారు. అదేవిధంగా కాటాపురం, చుట్టుపక్కల గ్రామాలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, తోటి అంగన్‌వాడీ టీచర్‌లు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అడవిలో జరిగిన ఈ పైశాచిక దుర్ఘటనపై కన్నెర్ర చేశారు. ఇదిలా ఉండగా ... దగ్గరి పరిచయం ఉన్న వ్యక్తులే నమ్మించి హత్యకు పాల్పడ్డారా అనే సందేహాలు సైతం వ్యక్తమవుతున్నాయి. అంగన్‌వాడీ టీచర్‌ను దారుణంగా హత్య చేసిన హంతకుల కోసం పోలీసులు గాలిస్తున్నట్లు పస్ర సీఐ శంకర్ విలేకర్లకు, అక్కడి వచ్చిన ప్రజలకు తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా జిల్లాలో ఒక అంగన్‌వాడీ టీచర్‌ను దారుణంగా హత్య చేయడం కలకలం రేపింది.



## న్యాక్ గ్రేడింగ్‌లో క్రియాశీల పాత్ర వహించిన విశ్వవిద్యాలయ బిల్డింగ్ డివిజన్

**-కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

యూనివర్శిటీ కేయూ, మే 15 (ప్రభాతవార్త) :

విశ్వవిద్యాలయ బిల్డింగ్ డివిజన్ న్యాక్ గ్రేడింగ్‌లో క్రియాశీల పాత్ర వహించిందని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. బుధవారం విశ్వవిద్యాలయ బిల్డింగ్ డివిజన్‌లో అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి అధ్యక్షతన వైస్‌ఛాన్సలర్‌గా పదవీ బాధ్యతల ముగింపు వస్తున్నా నేపథ్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సన్మానం స్వీకరించి స్టాఫ్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరి కృషి ఉంటుందని, సమిష్టిగా ఉడి ముందుకు పోవాలన్నారు. ప్రభుత్వ రంగ యూని వర్శిటీలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. నిర్మాణాలు కూడా చేపట్టినట్లు, పార్ట్‌టైం, కాంట్రాక్టు బోధనా సిబ్బంది, బోధనేతర ఉద్యోగులకు వేతనాల పెంపు కూడా జరిగిందని తెలియచేశారు. న్యాక్‌గ్రేడింగ్ సమయంలో ఎన్నో అడ్డంకులు వచ్చాయని, వాటిని అన్నింటిని సమిష్టిగా ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్‌ను బిల్డింగ్ డివిజన్ సిబ్బంది శాలువా, జ్ఞాపిక, పుష్ప గుచ్ఛాలతో సన్మా నించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య ఆర్.మల్లికార్జున్‌రెడ్డి, దూర విద్య సంచాలకులు ఆచార్య వి.రామ చంద్రం, ఇంజనీర్‌లు పి.రామయ్య, జి.భవాని ప్రసాద్, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, ఆడిట్ ఆఫీసర్ లింగంపల్లి రాము, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## కాపురం చెరువులో బయటపడ్డ అరుదైన విగ్రహం

**-కాకతీయుల కాలం నాటి ఖిల్లాల సమీపంలోనే కాపురం చెరువు**

మల్హర్‌రావు, మే 15, (ప్రభాతవార్త)



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని అమ్మెల్ట్ గ్రామమైన కాపురంలో గల ప్రసిద్ధి చెందిన కాపురం చెరువులో బుధవారం అరుదైన విగ్రహం బయటపడింది. కాపురం ఖిల్లాలకు ఆనుకుని ఉన్న చెరువులో వేసవికాలం నేపథ్యంలో నీరు తగ్గడంతో అరుదైన విష్ణుమూర్తి యొక్క విగ్రహం బయటపడినట్లు స్థానికులు గుర్తించారు. కాకతీయులు నిర్మించిన కాపురం ఖిల్లాలు, కాపురం చెరువు ఎన్నో వందల సంవత్సరాల చరిత్ర కలిగి ఉందని, పురావస్తు శాఖ అధికారులు దృష్టి సారిస్తే మరిన్ని అరుదైన శిలలు, పురాతన కళాఖండాలు బయటపడుతాయని స్థానికులు తెలుపుతున్నారు.

## ప్రతి ఒక్కరికి వ్యాధి నిరోధక టీకాలు అందించాలి

బయ్యారం,మే15,(ప్రభాతవార్త




మండలంలోని ప్రతి ఒక్కరికి వ్యాధి నిరోధక టీకాలు అందజేసి 100శాతం టార్గెట్‌ను పూర్తి చేయాలని జిల్లా డిప్యూటీ డియంహెచ్‌వో డాక్టర్ అంబరీష అన్నారు. బుధవారం మండలంలోని బాలాజీపేట, గౌరారం, సైదుల్‌నగర్ గ్రామాల్లో వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాదినిరోధక టీకాలు పూర్తిచేయడంలో జిల్లాను ముందు వరుసలో ఉంచాలన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలను 12వారాలలోపు నమోదు చేయాలని, రెండు రెండు చెకప్‌లో స్థానిక ప్రాథమిక వైద్యాధికారితో చేయించాలని, 3,4చెకప్‌లు జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి పంపించా లన్నారు. అక్కడ స్త్రీల వైద్య నిపుణులు పరీక్షలు చేసి స్కానింగ్ తీసి చెకప్ చేసి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ వైద్యంపై గ్రామీణుల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, గోపిచంద్, ఆరోగ్య కార్యకర్త అనిత, ఆశాలు వాణి, వనిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

యూనివర్శిటీ కేయూ, మే 15 (ప్రభాతవార్త) :

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి సంవత్సరం, రెండవ సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా పరీక్షలను కళాశాల ప్రొ.సుంకరి జ్యోతి సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బుధవారం నుంచి జూన్ 1వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహించబడుతాయని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టి నట్లు, ముఖ్యంగా ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని కరెంటు, మంచి నీటి వసతి కల్పిస్తున్నామని విద్యార్థులు 8.30గంటల కల్లా కళాశాలకు చేరుకోవాలని ప్రొ.జ్యోతి తెలిపారు.



# సామ్రాజ్యలక్ష్మిగా దర్శనమిచ్చిన భద్రకాళి అమ్మవారు

**- సాలభంజిక వాహనంపై ఊరేగింపు**

**- ఉభయ దాతలుగా తెలంగాణ రాష్ట్ర, వరంగల్ ఉమ్మడి జిల్లా కుమ్మరి సంఘం**

*వరంగల్ కలెక్టరేట్, మే 15, ప్రభాతవార్త :*

వరంగల్ నగరానికి ఇలవేల్పు దైవమైనటువంటి భద్రకాళి అమ్మవారి శ్రీ భద్రకాళి భద్రేశ్వర శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలల్లో భాగంగా బుధవారం ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి నిత్యహానికం నిర్వహించిన తదుపరి చతుస్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి గంధోత్సవం సాయంకాలం సాలభంజిక వాహనంపై అమ్మవారిని సామ్రాజ్యలక్ష్మిగా అలం కరించి ఊరేగింపు జరిపారు. అమ్మవారికి చందనోత్సవం జరపడం వల్ల భక్తులకు శాస్వసకోశ సంబంధమైన చర్మ సంబంధమైన ఎలాంటి రుగ్మతలు దరి చేరవని ఆలయ అర్చకులు చెప్పడం జరిగింది. ఈ రోజు పూజకు తెలంగాణ రాష్ట్ర, వరంగల్ ఉమ్మడి జిల్లా కుమ్మరి సంఘం వారు ఉభయ





దాతలుగా వ్యవహరించారు. అనంతరం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించగా ప్రముఖ పారిశ్రామికవేత్తలు కుమ్మరికుల ముఖ్యులు ఆమంచి నాగ పరిమళ ప్రజాపతి,



ఆమంచి రాజ్ ప్రదీప్ ప్రజాపతి, ఆమంచి అనసూయ ప్రజాప్రతిల సౌజ న్యంతో దాదాపు 700 మందికి అన్నదానం నిర్వహించబడింది. ఈ సంద ర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు మాట్లాడుతూ శాలభంజిక వాహనం మీద 32 మంది దేవకన్యలు వేసే ప్రశ్నల వర్షానికి ప్రత్యుత్త రమిస్తూ ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ తన సర్వజ్ఞత్వాన్ని తెలుపుతుంది. సాలభంజిక వాహనం మీద సేవింపబడుతున్న అమ్మవారిని దర్శిస్తే సకల శక్తులు సమకూరుతాయని, విద్యా, ఐశ్వర్యం, పరాక్రమం, అధికారం అన్ని సమకూరుతాయని, సామ్రాజ్యేశ్వరనయం కలుగుతుందని, ఆయన తెలిపారు. అంతేకాకుండా దేవాలయానికి వచ్చే భక్తులకు ఉచిత ప్రసాద వితరణ, చల్లటి త్రాగునీరు అమ్మవారి దర్శనం తదితర ఏర్పాట్లు ఆలయ కార్యనిర్వ హణాధికారి శేషు భారతి పర్యవేక్షించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఉపాధ్యక్షులు ఆవునూరు రామ్మూర్తి, వరంగల్ జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, కదారి ఓం ప్రకాష్ ప్రజాపతి, తౌటి దేవేందర్ ప్రజాపతి, వడ్లూరి విష్ణు ప్రజాపతి, ఆకారపు రాజగోపాల్ ప్రజాపతి, ఆకారపు శ్రీనివాస ప్రజాపతి, వడ్లూరి సత్యం ప్రజాపతి, ఉర్సు కుమ్మరి సంఘం అధ్యక్షులు ఆవునూరి నాగరాజు, కందికొండ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ సెక్షన్ అధికారుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ఇతర రాష్ట్రాలకు చెందిన అధికారుల బృందం జిల్లాకు వస్తున్నారని, ఎలాంటి లోటుపాట్లు రాకుండా పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం ఐడిఓసి మినీ కాన్ఫరెన్స్ హాల్‌నందు ఈనెల 20నుండి 24వరకు కేంద్ర ప్రభుత్వ అసిస్టెంట్ సెక్షన్ అధికారు బృందం జిల్లా పర్యటనకు రానున్న సంద ర్భంగా పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో పర్యటనపై సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..27మంది అధి కారులు 5రోజుల పాటు జిల్లాలోని భూపాలపల్లి మండలం గొర్లవీడు, కాటారం మండలం గంగారం, మహదేవపూర్ మండలం కాళేశ్వరం, రేగొండ మండలం కొడవటంచ, గణపురం మండలం చెల్పూర్ గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ అభివృద్ధి పథకాలపై అధికారుల బృందం అధ్యయనం చేయనున్నారని అన్నారు. అదే గ్రామాల్లో అధికారులు బస చేయాల్సి ఉన్నందున, బస చేసేందుకు అలాగే భోజన సౌకర్యాల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాటు చేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుండి అధికారులు వస్తున్నారని మన ప్రాంతంపై వారికి అవగాహన తక్కువగా ఉంటుందని, ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. గ్రామాల్లో పరిశీలించే అంశాలపై ఎంపిడిఓలు



కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అధికారుల బృందానికి చూపించాలన్నారు. ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆయా గ్రామాల్లోని నర్సరీలు, వైకుంఠదాయాలు, డంపింగ్ యార్డులు తదితర అంశాలను పరిశీలించే అవకాశం ఉన్నందున అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈపర్యటన పర్యవేక్షణకు డిపిఒ నారాయణరావును నోడల్ అధికారిగా నియ మించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈసమావేశంలో డాక్టర్ మర్రిచెన్నారెడ్డి ఇన్స్టిట్యూట్ ట్రైనింగ్ మేనేజర్ కుమార్ స్వామి, డిపిఒ నారాయణ రావు, డిఆర్డిఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఆయా మండలాల ఎంపిడిఓలు, పాల్గొన్నారు.





# తాడిచర్ల డేంజర్ జోన్‌లోని ఇండ్లను త్వరగా సేకరించాలి

**-డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు విన్నవించిన దండు రమేష్**

*మల్హర్‌రావు, మే 15, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్లలో ఉపరితల బొగ్గు గనుల వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్న పెద్ద తాడిచర్ల డేంజర్ జోన్ పరిధి లోని ఇండ్లను త్వరితగతిన సేకరించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్కకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, భూనిర్వాసితుల కమిటీ ఛైర్మన్ దండు రమేష్ విన్నవించినట్లు తెలిపారు. ఈసందర్భంగా దండు రమేష్ మాట్లాడుతూ. .కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయ మూడవ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి తాడిచర్ల జెన్‌కో ఉపరితల బొగ్గుగని డేంజర్ జోన్ ప్రాంతంలోని నివాస గృహాలు కూలి పోయిన నివాస గృహల ఫోటోలు చూపించి, ఈప్రాంత సమ స్యలను వివరించడం జరిగిందని, దానికి ఉప ముఖ్యమంత్రి సాను కూలంగా స్పందించి సమస్యను త్వరలో పరిష్క రిస్తామని తెలిపినట్లు వారు పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబానికి మార్నేని పరామర్శ

*ఐనవోలు,ప్రభాతవార్త*



మండలం లోని పంతిని గ్రామానికి చెందిన ఎర్రబెల్లి సుదర్శన్‌రావు (94) అనా రోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసు కున్న డిసిసిబి ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు బుధవారం మృత దేహాన్ని సందర్శించి నివాళుల ర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలో నందనం సొసైటీ వైస్ ఛైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు,మాజీ సర్పంచ్ బోయినపల్లి శ్రీనివాస్,దుప్పెల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# మురికి ముంపులో కాశీబుగ్గ సర్కిల్ -I మున్సిపల్ కార్యాలయం

**మురుగు, వర్షపు నీరు నిలిచి దుర్గంధం**

**తాత్కాలిక మరమ్మతులే తప్ప శాశ్వత పరిష్కారం ఏదీ?**

**కార్యాలయం ముందు స్థానికుల నిరసన**

*పోచమ్మ మైదాన్, మే 15, ప్రభాతవార్త*

గత కొన్ని ఏండ్లుగా ఓరుగల్లు నగరంలోని కొన్ని ముంపు ప్రాంతాలు కొద్దిపాటి వర్షానికే చెరువులను తలపిస్తూ మెయిన్ రోడ్లు, కాలనీలు, ఇంకా అనేక ప్రాంతాలు కూడా జలమయమై కనపడుతుంటాయి. ఈ నేపథ్యంలోనే మొన్న రాత్రి కురిసిన వర్షానికి కాశీబుగ్గ చౌరస్తా సమీపంలోని కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయం-1 ముందు వరద నీరుతో డ్రైనేజీ కాలువ పాటు డ్రైనేజీ కాలువ నుంచి వెలువడుతున్న మురుగు నీరు కార్యాలయం ముందు నిలిచి దుర్గంధంతో నగర ప్రజలతో పాటు కాలనీ వాసులు చుక్కలు చూస్తున్నారు. మున్సిపల్ కార్యాలయం వరదనీటిలో చిక్కుకుంటే పట్టించుకునే నాధుడే లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం రాత్రి కురిసిన వానకు కార్యా లయం ముందు భాగం పూర్తిగా నిండింది. ముఖ్యంగా అది ప్రధాన రహదారి కావడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోందని ప్రజలు వాపోతున్నారు.

**శాశ్వత చర్యలేవీ?**

నగరంలో కొద్దిపాటి వర్షానికే మున్సిపల్ కార్యాలయం ముందు వరద నీరుతో పాటు డ్రైనేజీ కాలువ ద్వారా నీరు భారీగా నిలిచిందని సమాచారం అందగానే సంబంధిత అధికారి కార్యాలయం ముందు పరిస్థితిని పరిశీలించడంతో పాటు ముంపునకు గల కారణాలను పర్యవేక్షించి నిలిచి ఉన్న నీటిని తొలగించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారి ఆదేశించగా సిబ్బంది మోటారు ద్వారా తాత్కాలికంగా నీటిని తొలగించడం జరిగింది. కానీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్టు సమస్యకు పూర్తిస్థాయిలో శాశ్వత మరమ్మతులు చేయకపోవడంతో మళ్లీ లక్ష్మీపురం నుంచి వస్తున్న డ్రైనేజీ కాలువ ద్వారా నీరు భారీగా నిలిచి దుర్గంధంతో, దోమలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు మండి పడుతున్నారు.



**ఎందుకిలా..?**

చెత్తా చెదారంతో ఈ ప్రాంతంలో డ్రైనేజీ కాలువలు ఎప్పుడు వ్యర్థాలు, చెత్తాచెదారంతో నిండి ఉంటున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా లక్ష్మీపురం కూర గాయల మార్కెట్, సిక్కు కాలనీ, ఎస్సీ కాలనీ, గిర్మాజీ పేటకు చెందిన కొన్ని వీధుల నుంచి డ్రైనేజీ కాలువ ద్వారా వస్తున్న మురికి నీరు మున్సిపల్ కార్యాలయం ముందు గల మురికి కాలువ గుండానే వెళ్లాలి. అయితే అటు కూరగాయల మార్కెట్ ప్రాంత వాసులు ఎస్సీ కాలనీ, సిక్కు కాలనీ వాసులు చెత్తా చెదారాన్ని ఎక్కువగా మురికి కాలువల్లోనే పడేస్తున్నట్టు తెలుస్తోంది. ఫలితంగా మురికి కాలువ అంతా చెత్తా చెదారంతో నిండి ఉండడంతో ఆదివారం కురిసిన వర్షానికి నీరు పోయే మార్గం లేక రోడ్డుపైకి నీరు చేరి మున్సిపల్ కార్యాలయాన్ని ముంపులో ముంచినట్టు తెలుస్తోంది. దీంతో మురికి కాలువలు చెత్తతో నిండిపోయి వర్షం పడినపుడు వరద నీరుతో పాటు మురుగు నీరు నేరుగా రోడ్లపైకి, ఇండ్లలోకి కూడా వస్తున్నాయి.

**సర్కిల్-1 కార్యాలయం ముందు నిరసన**

వరంగల్ తూర్పు నడిబొడ్డున ఉన్న కాశీబుగ్గ సర్కిల్‌లో ఎండాకాలంలో పడిన ఒక్క వర్షానికే డ్రైనేజీ నిండి ప్రధాన రహదారిపై చేరిన మురికి నీటిలో స్థానిక బిజెపి నాయకుడు గోవింద్ సింగ్ నిలబడి నిరసన తెలుపుతూ ఎండాకాలంలోనే ఇలా ఉంటే రానున్న వర్షాకాలంలో నగరంలో ముంపు పరిస్థితులు ఎలా ఉంటుందో తలుచుకుంటే భయం వేస్తుందని, మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందే ఇలాంటి పరిస్థితి ఉంటే ఇంకా మహానగరంలో పారిశుధ్య పనులు ఎలా ఉన్నాయో ఊహించుకోవచ్చు. ఇప్పటికైనా బల్దియా కమిషనర్ స్పందించి సంబంధిత అధికారికి ఆదేశాలు జారీ చేసిన మళ్లీ ఇలాంటివి జరగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## తరుగు తీస్తే చర్యలు తప్పవు: అడిషనల్ కలెక్టర్

*ఖానాపురం, మే 15, ప్రభాతవార్త*



రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలులో ఒక కిలో తరుగు తీసిన కఠిన చర్యలు ఉంటాయని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మండలంలోని బుధరావుపేట, అయినపెల్లి పీపీసీ సెంటర్లను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ కొందరు రైస్ మిల్లర్లు ఏ గ్రేడ్ ధాన్యాన్ని కూడా సాధారణ గ్రేడ్‌లలో కొనుగోలు చేస్తున్నారనే విషయం మా దృష్టికి వచ్చిందని వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతులు కూడా ధాన్యాలలో తాలు లేకుండా మిల్లులకు తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శివప్రసాద్, డిసిఓ సంజీవ రెడ్డి, డిఎం సంధ్యారాణి, డిటి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## గాలివాన బీభత్సానికి ఇండ్లు ధ్వంసం

*నర్సంపేట, మే 15, ప్రభాతవార్త*



గాలివాన బీభత్సానికి ఇండ్ల రేకులు కొట్టుకుపోయి ఇల్లు ధ్వంసమైన సంఘటన నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలో చోటుచేసుకున్నది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం గాలితో కూడిన వర్షం బీభత్సానికి మహేశ్వరం గ్రామానికి చెందిన కొలుగురి రజిత, కొలుగురి బాబుల ఇండ్ల పైకప్పు గాలివాన బీభత్సానికి కొట్టుకుపోయాయి. ఈ సందర్భంగా బాధితులు రజిత, బాబు మాట్లాడుతూ అకాల వర్షాలు గాలివానతో వచ్చిన సంఘటన పట్ల వారు ఉంటున్న ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ఆర్థికంగా తమ కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

## పాఠశాలలను పట్టించుకోని విద్యాశాఖ అధికారి

*నర్సంపేట, మే 15, ప్రభాతవార్త*






ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా మచ్చాపురం గ్రామంలోని ఉన్న ప్రగతి హై స్కూల్ యాజమాన్యం నర్సంపేట డివిజన్లోని వివిధ మండలంలోని గ్రామాల్లో ప్రగతి హైస్కూల్, ఐఐటి మెడికల్ ఫౌండేషన్ (డిబిఎస్ఈ), పేర్లతో ప్రచారం నిర్వహిస్తున్నారని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ అన్నారు. ప్రభుత్వ నియమాల ప్రకారం వరంగల్ జిల్లాలోని ఉన్న ప్రైవేట్ పాఠశాలలు స్కూల్లో పేర్ల ముందు టెక్నో, మెడికల్ ఐఐటి ఇ టెక్నో (సిబిఎస్ఈ) పేర్లతో ప్రచారం నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తుంటే చోద్యంగా చూస్తున్న విద్యాశాఖ అధికారులు, ఇక్కడ తల్లిదండ్రులు మరియు విద్యార్థులను ఆకట్టుకునేందుకు ప్రగతి హైస్కూల్ యాజమాన్యం మాత్రం (సిబిఎస్ఈ), పర్మిషన్ లేకున్నా అప్పటికీ డిబిఎస్ఈ సిలబస్‌తో ప్రత్యేక ప్రణాళికతో క్లాసులు నిర్వహిస్తామని, భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లతో ప్రచారం నిర్వహిస్తున్న ప్రగతి హైస్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యాశాఖ అధికారులను ఏబిఎస్ఎఫ్ పక్షాన కోరారు. లేని పక్షాన విద్యార్థుల తల్లిదండ్రులను, మోసం చేస్తున్న ప్రగతి హైస్కూల్ యాజమాన్యంపై ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తామని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, వినయ్, రాజేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెమిస్టర్ పరీక్షలు

*నర్సంపేట, మే 15, ప్రభాతవార్త*



ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేటలో అటానమస్ క్రరికులంలో బిఏ, బి.కామ్, బి.ఎస్.సి మొదటి సంవత్సరం ద్వితీయ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు బుధవారం నుండి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ తెలిపారు. బుధవారం నాటి పరీక్షా కొరకు ప్రిన్సిపాల్ ద్వారా ప్రశ్న పత్రం ఆవిష్కరించబడింది. పరీక్షలు సమర్థవంతంగా మరియు కట్టుదిట్టంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలోని అన్ని పరీక్షా గదులను ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది సమీక్షించారు. పరీక్షా గదులను ప్రారంభోత్సవంలో కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఐ. శివనాగశ్రీను, సహాయక నియంత్రణ అధికారులు డాక్టర్ బి. రమేష్, పి. త్యాగయ్య, అకాడమిక్ కో ఆర్డినేటర్ యం. నరేంద్రర్, యల్. సత్యనారాయణ, డాక్టర్ బి. విష్ణు కుమార్, డాక్టర్ జి. ప్రసూన, యం. సమ్మయ్య, డాక్టర్ జె. లకన్ సింగ్, డాక్టర్ టి. సుమతి, డాక్టర్ యం. శైలజ, డాక్టర్ వి. పూర్ణచందర్, డాక్టర్ కుమారస్వామి, ఏఓ యస్. స్వరూప రాణి పాల్గొన్నారు.

## భవన స్థలం కబ్జాపై స్పందించని అధికారులు

*నర్సంపేట, మే 15, ప్రభాతవార్త*



నర్సంపేట నియోజకవర్గ డిబిఆర్‌పి కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి నియోజకవర్గ డిబిఆర్పి ఇన్చార్జ్ గణిపాక అశోక్ అధ్యక్షత వహించగా డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దళిత బహుజనుల రాజ్యాధికారమే ధ్యేయంగా బహుజనుల హక్కుల కోసం అహర్నిశలు శ్రమిస్తూనే ప్రభుత్వ భూములు కాపాడడంలో మా వంతు బాధ్యత వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా నర్సంపేట పట్టణంలో అంబేద్కర్‌కు 5అడుగుల దూరంలో గత 5 సంవత్సరాల క్రితం దాత దొడ్డ మోహన్ రావు సమాజంలో మంచి పేరు కోసం సేవా దృక్పథంతో అన్ని వర్గాల పిల్లల చదువు కోసం తన ఇంటిని నీటిపారుదల కార్యాలయానికి నీటి పారుదల కార్యాలయ స్థలం గర్ల్స్ హైస్కూల్ పిల్లల కోసం కేటాయించాలనే ఒక లక్ష్యంతో కోటి రూపాయల విలువ గల భవనాన్ని అప్పటి కలెక్టర్, నర్సంపేట ఆర్డీవో, 13వ వార్డు ప్రజల సమక్షంలో ఇంటి తాళం ఆర్డీవోకి అందజేయడం జరిగిందని అన్నారు. ఈ భవనాన్ని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు గత 10రోజులుగా ఆ భవనాన్ని కూల్చివేస్తూ ఏం జరుగుతుందో ఎవరికి తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా భవనం యొక్క స్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎన్నో పత్రికల్లో ఈ భవనం గురించి వార్తలు వచ్చినప్పటికీ కూడా ఎవరు స్పందించకపోవడం చాలా విడ్డూరంగా అనిపిస్తుందన్నారు. వెంటనే జిల్లా రెవెన్యూ అధికారులు భవనంపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను నర్సంపేట నియోజకవర్గం ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేస్తూ ఆ భవనాన్ని వెంటనే ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలని లేదంటే ప్రజా ఉద్యమాలు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్పి జిల్లా నాయకులు రాపర్తి జగన్నాథం, మండల ఇన్చార్జ్ కందగట్ల సరేష్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

*ఖానాపురం, మే 15, ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు కారు ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బుధరావుపేట సమీపంలో సంగెం కాల్వ సమీపంలో మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన రావుల వెంకన్న(48) గీత కార్మిక వృత్తి చేస్తూ జీవనం కొనసాగించేవాడని రోజుమాదిరిగానే ఈ రోజు కూడా తాడి చెట్టు ఎక్కి ఇంటికి వస్తున్న క్రమంలో మహబూబాబాద్ నుండి నర్సంపేట వైపుకు వెళ్లే కారు వేగంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుటుంబం వెంకన్నపైనే ఆధారపడి ఉండటంతో కుటుంబ పెద్ద దిక్కు మరణించడంతో వారు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించింది. మృతునికి ఇద్దరు కుమారులు భార్య ఉన్నారు. మృతుని భార్య రాధిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.




**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## మృతుడి కుటుంబానికి నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు

*నెక్కొండ, మే 15, ప్రభాతవార్త*



నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఈదునూరి సోమయ్య అనారోగ్యంతో మరణించడంతో మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, ఈదునూరి దిలీప్, ఈదునూరి ప్రభాకర్, వడ్డానడరి కుమారస్వామి, షేక్ పాషా హైపై, సన్నీ తదితరులు మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్‌ను తనిఖీ చేసిన జిల్లా ఆరోగ్యశాఖ అధికారి

*నర్సంపేట, మే 15, ప్రభాతవార్త*



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకట రమణ ఆదేశాల ప్రకారం జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రకాష్ మరియు బృందంచే నర్సంపేట పట్టణంలో ప్రైవేట్ హాస్పిటల్ వందన నర్సింగ్ హోమ్, పావని నర్సింగ్ హోమ్, ఏఎన్నార్ హాస్పిటల్, లీల హాస్పిటల్ తనిఖీలు చేయడం జరిగింది. ఇందులో పావని నర్సింగ్ హోమ్‌లో ఉండవలసిన డాక్టర్లకు బదులుగా ఇతర డాక్టర్లు పనిచేయడం వలన అర్హత లేకుండా ల్యాబ్లు నిర్వహిస్తున్న సిబ్బందిని గుర్తించి ఆ సిబ్బంది ద్వారా మేనేజ్మెంట్‌కు నోటీసులు ఇవ్వడం జరిగినదని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్ తెలిపారు. మాత శిశు సంక్షేమ అధికారి డాక్టర్ ఆచార్య గర్భస్థ పిండ లింగ నిర్ధార చేయు ప్రైవేట్ హాస్పిటల్లో తనిఖీలు నిర్వహించారు. ప్రైవేట్ హాస్పిటల్లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన అబార్షన్ చేసిన, అనవసరమైన ఆపరేషన్ చేసిన రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా నిర్వహిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అనుమతి పొందని డాక్టర్లు వైద్యం చేసిన వారిపైన చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ అధికారి డాక్టర్ ఆచార్య డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎల్డి కంప్యూటర్ నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



*జనగామ టౌన్, మే 15 (ప్రభాతవార్త) :* ఈనెల 27వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ఎన్నికలు జరగనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. 25-జనగామ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటుహక్కు వినియోగించుకునేందుకు గ్రాడ్యుయేట్లు 23,419మంది ఉన్నట్లు తెలియచేశారు. ఓటుహక్కు వినియోగించుకునేందుకు 27పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనగామ జిల్లాలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌లు ఉండగా అందులో జనగామ డివిజన్‌లో 9,341పురుష ఓటర్లు, 5,544మహిళా ఓటర్లు, ఇతరులు ఒకరు ఉన్నట్లు, మొత్తం 14,886ఓటర్లు ఉన్నారని తెలిపారు. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌లో 5,574పురుష ఓటర్లు, 2,959మంది మహిళ ఓటర్లు ఉన్నట్లు, మొత్తంగా 8,533మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. రెండు డివిజన్‌లు కలుపుకుని పురుష ఓటర్లు 14,915, మహిళా ఓటర్లు 8,503, ఇతరులు ఒకటి నమోదు కాగా, మొత్తం 23,419మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అదే విధం గా 85సంవత్సరాలు దాటిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలియచేశారు. అలాగే దివ్యాంగులు 506మంది పురుషులు ఉండగా 219మంది మహిళలు కలిపి మొత్తం 725మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఓటు వివరాలు తెలుసుకునేందుకు వెబ్‌సైట్ ద్వారా పోలింగ్ కేంద్ర వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## కేంద్ర బృందం పర్యటన

*పాలకుర్తి, మే 15 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు వారు బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా రాఘవాపూర్ గ్రామంలో ప్రతీ ఇంటికి ఇంకుడు గుంతలు ఉండడంతోపాటు నీటి ఊటకుంటలు ఉండడంతో గ్రౌండ్ వాటర్ బాగానే ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త బీజన్ కేటన్ మొహంత, సబ్ డివిజనల్ ఇంజనీర్ సెంట్రల్ వాటర్ కమిషనర్ డి.చైతన్య, జనగామ డీఆర్‌డీఏ పీఓ వీరన్న, జనగామ డీఆర్‌డీఏ సీటీపీ కె.శ్రీనివాస్‌రెడ్డి, పాలకుర్తి మండల ఏపీఓ ఇసి, టీఏఎస్, ఎంపీడీవో ఎ.రాములు, ఎంపీపీ నల్లనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### -ఎంపీడీవో రఘురామకృష్ణ

*బచ్చన్నపేట, మే 15 (ప్రభాతవార్త) :* మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ సూచించారు. బుధవారం ఆయన పలు గ్రామాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున ప్రత్యేక పాలన కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు, లైటింగ్, రోడ్ల పరిశుభ్రత వంటి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధచూపాలన్నారు. సిబ్బందికి సకాలంలో వేతనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ట్రాక్టర్ ఈఎంఐ, కరెంటుచార్జీలు వెంట వెంటనే చెల్లించాలన్నారు. గ్రామాల్లోనే అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కృషిచేయాలన్నారు.

## రైలు ఢీకొని గ్యాంగ్ మెన్ మృతి

*రఘునాథపల్లి, మే 15 (ప్రభాతవార్త) :*



ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఓ గ్యాంగ్‌మెన్ మృతిచెందిన సంఘటన మండలకేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. ఆలేరు జంక్షన్ పరిధిలోని 8వ నెంబర్ గ్యాంగ్ (రఘునాథపల్లి)లో గ్యాంగ్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న మండలంలోని నిడిగొండ గ్రామానికి చెందిన గొరిగె మధుకుమార్ (29) మండలకేంద్రంలో నైట్‌డ్యూటీ చేసి ఉదయం స్వగ్రామానికి రైలుపట్టాలు దాటి వెళ్లుతున్నాడు. ఇదే క్రమంలో హైదరాబాద్ వైపు ఓరైలు వెళ్లుతుండగా రైలు వెళ్లేపోయే వరకు వేచి ఉండి పట్టాలు దాటాడు. అదేసమయంలో హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వస్తున్న కోనార్క్ ఎక్స్‌ప్రెస్ మధుకుమార్‌ను ఢీకొట్టింది. ఈఘటనలో మధుకుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జీఆర్‌పీ హెడ్‌కానిస్టేబుల్ రమణారెడ్డి, కానిస్టేబుల్ సిహెచ్.నరేష్‌లు సంఘటన స్థలం వద్దకు చేరుకుని కేసునమోదు చేసుకొని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

## రికార్డులు సక్రమంగా నిర్వర్తించాలి

*బచ్చన్నపేట, మే 15 (ప్రభాతవార్త) :*



అంగన్‌వాడీ కేంద్రాల్లోని రికార్డులు సక్రమంగా నిర్వర్తించాలని పంచాయతీ కార్యదర్శులు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ బుధవారం అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీచేస్తున్నారు. ఈసందర్భంగా ఆలీంపూర్‌లోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తనిఖీచేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. స్టాకు ఎంత ఉంది, ఎంతమంది పిల్లలు ఉన్నారు, ఎంతమంది గర్భిణీలు, బాలింతలు ఉన్నారు, ప్రతీనెల స్టాకు ఎంత వస్తుంది, పిల్లల హాజరుశాతం, గుడ్ల సరఫరా సక్రమంగా ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనమాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని టీచర్లు నెరవేర్చాలన్నారు. కేంద్రాల్లో పిల్లల హాజరుశాతం మరింత పెంచాలన్నారు. ప్రతీ కేంద్రంలో పౌష్టికాహారం సకాలంలో అందచేయాలన్నారు. కేంద్రం పరిధిలో పూర్తి సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా బచ్చన్నపేట విజయలక్ష్మీ అంగన్‌వాడీ కేంద్రంను పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజు, సాల్వాపూర్‌లోని కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మీ, రమాదేవి, ఎలికట్టె వినోద తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మరాయినిపహాడ్‌లో ఊరుపండుగ వేడుకలు

*చెన్నూరావుపేట, మే 15, ప్రభాతవార్త* మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో బుధవారం ఊరు పండుగ వేడుకలు ప్రారంభమయ్యాయి. గ్రామం ఏర్పడి శత వసంతాలు అవుతున్న సందర్భంగా మూడు రోజుల పాటు ఇక్కడ వేడుకలు నిర్వహిసునతన్నారు. ఇందులో భాగంగా తొలి రోజు స్థానిక కమ్యూనిహాల్‌లో గ్రామస్తులకు సహపంక్తి భోజనాలు నిర్వహించారు. అలాగే సాయంత్రం గ్రామ సమీపంలోని స్మశానవాటిక వద్ద గతంలో మరణించిన కుటుంబ సభ్యులు, బంధువుల ఆత్మశాంతికోసం దివ్యబలిపూజ నిర్వహించారు. స్థానిక చర్చి ఫాస్టర్ యాగారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్ట్‌కు దరఖాస్తు ఆహ్వానం

*జనగామ టౌన్, మే 15 (ప్రభాతవార్త) :* గ్రూప్1 (ప్రిలిమ్స్), సివిల్‌సర్వీస్ (ప్రిలిమ్స్)-2024 పరీక్షకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్ట్‌ను జనగామ జిల్లాకు సంబంధించిన ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ దావరా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీవెల్ఫేర్ అధికారి బి.రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్1 (ప్రిలిమ్స్), సివిల్‌సర్వీస్ (ప్రిలిమ్స్)-2024 పరీక్షకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్ట్‌ను స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.పీ.వి.ప్రసాద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రూప్-1(ప్రిలిమ్స్) గ్రాండ్ టెస్ట్‌ను హన్మకొండలోని బీసీ స్టడీ సర్కిల్‌లో ఈనెల 18, 20, 22, 24, 25, 27, 29, 31, జూన్ 1, 3వ తేదీలలో నిర్వహిస్తున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.పీ.వి ప్రసాద్ తెలియచేశారన్నారు. అలాగే సివిల్ సర్వీస్(ప్రిలిమ్స్)-2024 ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్ట్‌ను ఈనెల 23, 26, 28, 30, జూన్ 10, 12 తేదీలలో హైదరాబాద్‌లోని సైదాబాద్ స్టడీ సర్కిల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారన్నారు. కావున, జనగామ జిల్లాకు సంబంధించిన ఆసక్తిగల అభ్యర్థులు వరంగల్ జిల్లాస్టడీ సర్కిల్, హైదరాబాద్ లోని సైదాబాద్ స్టడీ సర్కిల్ నిర్వహిస్తున్న ఆఫ్‌లైన్ గ్రాండ్ టెస్ట్‌కు హెచ్‌టీటీపీఎస్: //స్టడీసర్కిల్.సిజీజీ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జనగామ జిల్లా బీసీవెల్ఫేర్ అధికారి రవీందర్ తెలిపారు. మరిన్ని వివరాలకు 040-27077929 / 24071178 ద్వారా లేదా 9492880366 నంబర్లను సంప్రదించాలన్నారు.

## రెయిన్‌బో యూత్ చేయూత

*తరిగొప్పుల, మే 15 (ప్రభాతవార్త) :* తరిగొప్పుల మండలపరిధిలోని అక్కరాజుపల్లి గ్రామ పేద కుటుంబానికిచెందిన బొంత లచ్చవ్వ అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఈవిషయం తెలుసుకున్న రెయిన్‌బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25కిలోల బియ్యం, ఐదుకిలోల వంటనూనె అందచేశారు. యూత్ చేస్తున్న సేవా భావానికి గాను గ్రామస్తులు వారిని అభినందించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అంకం రాజు, సభ్యులు అక్తర్, జొన్నగోని రాజు, తరుణ్, సాంబరాజు పాల్గొన్నారు.



# జిల్లా ఉద్యాన అధికారుల నూతన ఫోన్‌నంబర్లు

*జనగామ టౌన్, మే 15 (ప్రభాతవార్త) :* జనగామ జిల్లాలోని ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారులు గతంలో వాడిన ఫోన్‌నంబర్లు పనిచేయవని, వారికి నూతన ఫోన్‌నంబర్లను అందించినట్లు రైతులు ఈవిషయమై గ్రహించాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి కెఆర్.లత బుధవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. జనగామ జిల్లాలోని ఉద్యాన, పట్టుపరిశ్రమ రైతులు డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ వారు కొత్తగా ఎయిర్‌టెల్ సిమ్‌కార్డులు అధికారులకు అందించినట్లు తెలిపారు. కావున జిల్లాలోని ఉద్యాన అధికారులు గతంలో వాడిన ఫోన్ నంబర్లు ఇకముందు పనిచేయవని, నూతనంగా వచ్చిన ఎయిర్‌టెల్ ఫోన్ నంబర్లతో ఉద్యాన పంటలకు సంబంధించిన సలహాల కొరకు రైతులు అధికారులను సంప్రదించాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి కెఆర్.లత తెలిపారు. జిల్లా అధికారులకు అందించిన నూతన ఫోన్‌నంబర్ల వివరాలు ఈవిధంగా ఉన్నాయి, జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి కెఆర్.లత -89777 14093, ఉద్యాన అధికారి, జనగామ నియోజకవర్గం జె.రవికాంత్ - 89777 14094, ఉద్యాన అధికారి, పాలకుర్తి నియోజకవర్గంజి.ధీరజ్ - 89777 14095, ఉద్యాన అధికారి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం జి.ధీరజ్- 89777 14095

# ధాన్యం తడవకుండా కల్లాలు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా**

**అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

*భూపాలపల్లి రూరల్/మహముత్తారం, మే 15, ప్రభాతవార్త*

అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం తడవకుండా కల్లాలు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు రైతులకు సూచించారు. బుధవారం భూపాల పల్లి మండలంలోని ధీక్షకుంట, నందిగామ, పందిపంపుల, మహముత్తారం మండలంలోని మీనాజీపేట, రేగులగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనూహ్యంగా కురుస్తున్న వర్షాలతో ధాన్యం రాసులు తడువ కుండా టార్పాలీన్‌ల్కుప్పాలని రైతులకు అవగాహన కల్పించారు. ధాన్యం కేంద్రానికి అనువైన ఎగువ ప్రాంత భూమిని గుర్తించాలని కొనుగోలు కేంద్రాలను ఇంచార్జ్‌లను ఆదేశించారు. అకాలంగా కురుస్తున్న వర్షాల కారణంగా వరి పొలాల్లోకి నీరు



చేరుతోందని, తడవకుండా తగు సంరక్షణ చర్యలు పాటించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం సకాలంలో రవాణా చేసేందుకు అవసరమైన సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని అన్నారు. ఓపిఎంఎస్ ప్రకారం తక్షణమే రవాణా, మిల్లర్ల ఎలాంటి ఇబ్బందులు రాకుండా దిగుమతి చేసేందుకు హమాలీలను అందుబాటులో ఉంచాలని ఆయన పేర్కొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

*మొదటి పేజీ తరువాయి :*

జిల్లాలో రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల జిల్లాలోని ఒక మండలానికి చెందిన వ్యక్తికి తెలియని అమ్మాయి నెంబర్ డిపితో పార్ట్‌టైం కావాలా అనే మెసేజ్ వచ్చింది దానికి బాధితుడు సరే అని మెసేజ్ పెట్టగా వెంటనే నేరస్థులు ఒక యూట్యూబ్ వీడియె లింక్ పెట్టి దాన్ని లైక్ అండ్ షేర్ చేసి సంబందించిన స్క్రీన్‌షాట్‌ను తనకు పెట్టమని చెప్పగా బాధితుడు అదేవిధంగా చేశాడు. ఇలా మూడుసార్లు టాస్కలు చేయగా మూడు టాస్క్‌లకు గాను 150 రూపాయలకు సంబందించిన విత్‌డ్రా కోడ్‌ను దాన్ని విత్‌డ్రా చేసుకొనుటకు ఒక టెలిగ్రామ్ ప్రొఫైల్ లింక్‌ను పంపించి ఆ వ్యక్తిని కాంటాక్ట్ అవమని చెప్పగా బాధితుడు లింక్‌ను క్లిక్‌చేసి టెలిగ్రామ్ గ్రూప్‌లో ఒక లేడిని కాంటాక్ట్ అయి తన విత్‌డ్రా కోడ్‌ను తెలుపగా ఆమె బాధితుని వ్యక్తిగత వివరాలు తెలుసు కొని 150రూపాయలను బాధితుని అకౌంట్‌కు పంపించింది. ఇలా కొన్ని టాస్క్‌లు చేయిస్తూ బాధితునితో డబ్బులు ఇన్వెస్ట్ చేయిస్తూ అలా 12లక్షల వరకు చేయగా చివరకు అవి విత్‌డ్రా కాక పోవడంతో గమనించిన బాధితుడు 1930కి కాల్‌చేసి పిర్యాదు చేశాడు. ఈ విధంగా సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా ఎత్తుగడలు వేసి బాధితులను మోసం చేసి అధిక మొత్తంలో డబ్బులు దోచుకుంటారని ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930నెంబర్‌కు కాల్‌చేసి పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు.



# జిల్లాలో పెరిగిన పోలింగ్‌శాతం

**- గత ఎన్నికలతో పోలిస్తే 6.6పోలింగ్ శాతం అధికం**

**- 74.96 సగటు పోలింగ్‌శాతం నమోదు**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాలో గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్‌శాతం అధికంగా పెరిగిందని, జిల్లాలో 74.96సగటు పోలింగ్ శాతం నమోదైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. 2019లోక్‌సభ



ఎన్నికలతో పోలిస్తే ఈసారి 6.6శాతం అత్యధికంగా పోలింగ్ నమోదు కావడం విశేషమని, 2019లో జిల్లా సగటు పోలింగ్‌శాతం 68.26కాగా, ఈసారి 74.96శాతం మంది ఓటును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. జిల్లాలో నియోజకవర్గాల వారీగా చూస్తే జనగామ అసెంబ్లీ సెగ్మెంట్‌లో 74.68శాతం, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 78.77శాతం, పాలకుర్తిలో 71.43శాతంగా పోలింగ్ నమోదైంది. 2019ఎన్నికల్లో జనగామలో 68.26, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 70.42, పాలకుర్తిలో 66.11శాతం పోలింగ్





నమోదైందని తెలిపారు. జిల్లాలో పోలింగ్‌శాతాన్ని పెంచడంకోసం విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి ప్రతీచోటా ప్రజలకు ఓటు ప్రాముఖ్యతను వివరించి వారు ఓటుహక్కును వినియోగించుకునేలా ఎంతగానో కృషి చేయడం జరిగిందని, ఓటర్లలో చైతన్యం తీసుకొచ్చేందుకు గాను గ్రామ గ్రామాన కళాకారులచే ప్రచార కార్యక్రమాలు నిర్వహించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే రద్దీ ప్రాంతాల్లో విద్యార్థులచే ప్లాష్‌మాబ్‌లు, మానవహారాలు, ర్యాలీలు నిర్వహించి ఓటుగొప్ప తనాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్లడం జరిగిందన్నారు. ప్రజస్వామ్యంలో ఓటువిలువ గురించి దివ్యాంగులకు సైన్ లాంగ్వేజ్‌లో అవగాహన కల్పించామని, 85ఏళ్ల పైబడిన వయోవృద్ధులకు, ట్రాన్స్‌జెండర్లకు ఓటుహక్కు మన ఆయుధమనే నినాదాన్ని చేరవేశామన్నారు. అన్ని విధాలుగా ఓటుహక్కు బాధ్యతను సక్రమంగా తప్పనిసరిగా ఉపయోగించాలనే భావన ప్రజల్లో కలిగించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలో అత్యధిక ఓటరు నమోదుకు ఎంతో కృషి చేశామన్నారు. ఓటింగ్ శాతం పెంచడంలో సహకరించిన ప్రజలకు, యువతకు, అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా కృతజ్ఞతలు తెలియచేశారు.

# ఇసుక లారీలను నియంత్రించాలి

**సమయపాలన పాటించాలి**

*ములుగు, మే 15, ప్రభాతవార్త :*

ఇసుక లారీలను నియంత్రించాలని, సమయపాలన పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్ అన్నారు. ఈ మేరకు ఆయన ములుగు జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక లారీలపై అధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడంతో లారీ డ్రైవర్లు ఓవర్ లోడుతో ఓవర్ స్పీడుతో వెళ్తున్నారని ఆయన తెలిపారు. అలాగే కొంత మంది లారీ డ్రైవర్లు మద్యం సేవించి లారీని నడుపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటి వరకు చాలా మంది ప్రమాదాల్లో మరణించారని ఆయన ఆవేదన చెందారు. గత ప్రభుత్వంలో రాత్రి 8 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు మాత్రమే ఇసుకను తరలించే విధంగా పర్మిషన్ ఉండేదని, ఇప్పటి ప్రభుత్వంలో ఒక అడ్డు అదుపు లేకుండా ఇసుక మాఫియా సమయ పాలన లేకుండా నడుపు తున్నారని, ఈ విష యంపై జిల్లా కలెక్టరు, మైనింగ్ అధికారులు తక్షణమే స్పం దించి తగిన చర్యలు తీసుకోవాలని కోగిల మహేస్ కోరారు.



# ఎంఎల్‌సి ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయాలి

*మొదటి పేజీ తరువాయి :*



ఈ నెల 27న నిర్వహించే నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసుకొని ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావాలని అడిషనల్ సీఈవో లోకేష్‌కుమార్ అన్నారు. బుధవారం జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌తో కలసి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయా జిల్లాల కలెక్టర్‌లతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు తమతమ జిల్లాలోని బ్యాలెట్ బాక్సులను తయారుచేసుకొని సిద్దంగా ఉంచుకోవాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉంటుందని రోజువారి నివేదికలు ఎప్పటికప్పుడు పంపాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలో అవసరమయ్యే బ్యాలెట్ బాక్సులు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అధనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డివో అలివేలు, ఎలక్షన్ విభాగం సూపరింటెండెంట్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**-వంద పడకల ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ..**

**-రోగుల కోసం 60త్రీ సీటర్స్ చైర్స్ మంజూరుకు తక్షణ చర్యలు**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం స్థానిక వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రిలో రోగుల ఓపీ రిజిష్టర్, శానిటైజేషన్‌ను క్రిటికల్, కాజ్ వాలిటి, ఆపరేషన్ థియుటర్‌ను పరిశీలించారు. గతంలో ఆపరేషన్ థియేటర్‌కు కావలసిన వైద్య పరికరాలకు నిధులు మంజూరు చేయగా ఆపరేషన్ థియేటర్‌కు నూతనంగా కొనుగోలు చేసిన వైద్య పరికరాలను ఆపరేషన్ థియేటర్‌లోకి ఆప్రాన్ ధరించి వెళ్లి పరిశీలించారు. అనంతరం గతంలో ఆసుపత్రికి 5ఎయిర్ కండీషనర్‌లు(ఏసీలు) మంజూరు చేశామని వాటి వినియోగం గురించి అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల వ్యాధులు భారిన పడిన ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స తీసుకోకుండా స్థానిక వంద పడకల ఆసుపత్రిలోనే ఆర్థో సేవలు అందుబాటులోకి తేవడం వల్ల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. ఆసుపత్రిలోని వైద్యులు ఓపి కోసం వచ్చే రోగులు నిలబడవలసి వస్తుందని, రోగుల కోసం 60త్రీ సీటర్స్ చైర్స్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా తక్షణమే మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ..రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, చికిత్సకు వచ్చే ప్రజల పట్ల మర్యాదగా, సాను కూలంగా వ్యవహరించాలని సూచించారు. వారికి మనోధైర్యాన్ని కల్పించాలని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ కోడూరి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# జాతీయ డెంగీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**-ఆరోగ్య విస్తరణ అధికారి రామకృష్ణ**

మహబూబాబాద్,మే15,(ప్రభాతవార్త)

నేడు జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సబ్‌సెంటర్‌లలో డెంగ్యూ గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని ఆరోగ్య విస్తరణ అధికారి రామకృష్ణ తెలిపారు. జిల్లాలో డెంగ్యూ వ్యాదిని నిర్మూలించాలని ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే డెంగ్యూను



తరిమికొట్టవచ్చన్నారు. దోమలను లార్వా దశలోనే ఆయిల్‌బాల్స్ వేసి నివారించాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నేటి డెంగ్యూ దినోత్సవంలో ప్రతి ఒక్కరుపాల్గొనాలని సూచించారు.

## దేశంకోసం ప్రాణాత్యాగం చేసిన సుఖదేవ్

**-సుఖదేవ్ థాపర్ జయంతి వేడుకలు**

**-నేతాజి సేవాసమితి అధ్యక్షుడు డాక్టర్ నాగరాజు**

మహబూబాబాద్ నెహ్రూ సెంటర్,మే15,(ప్రభాతవార్త)



బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారత దేశ స్వాతంత్య్రం కోసం పోరాడి ఉరికంబాన్ని ఎక్కి వీరమరణం పొందిన సుఖదేవ్ ప్రాణత్యాగం గొప్పదని నేతాజి సేవాసమితి అధ్యక్షుడు డాక్టర్ నాగరాజు అన్నారు. బుధవారం సుఖదేవ్ 117వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం తమ అమూల్యమైన ప్రాణాలు త్యాగం చేసిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ థాపర్ వంటి వీరుల స్ఫూర్తితో భారతీయులంతా దేశభక్తి భావాలతో సనాతన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకునేందుకు ఐక్యంగా ఉండి పోరాడాలన్నారు. లక్ష్మణ్, వివేక్, లక్ష్మీనారాయణ, విశ్వనాథం, నాగేందర్, ముదిగొండ విశ్వనాథం, జయప్రకాష్ లోయ, శ్రీనివాస్, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలి

దంతాలపల్లి,మే 15,(ప్రభాతవార్త)



పుట్టినరోజును పురస్కరించుకుని వృద్ధాశ్రమంలో పండ్లను పంపిణీ చేసి సామాజిక సేవాకార్యక్రమం అభినందనీయమని ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు,భారత యాదవ సమితి మండల అధ్యక్షులు వల్లపు యుగేందర్ అన్నారు.బుధవారం మండలంలోని పెద్దముప్పారం అమ్మఒడి వృద్ధాశ్రమంలో యుగేందర్ పుట్టినరోజును పురస్కరించుకుని వృద్ధులకు పండ్లను పంపిణీ చేసిన అనంతరం అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తన పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతియేటా పేద విద్యార్థులకు విద్యా సామాగ్రితోపాటు ఈలాంటి పండ్ల పంపిణీ కార్యక్రమాలను చేపట్టం అనావాయితీగా చేస్తున్నామన్నారు.మనం ఎన్నేండ్లు బతికామనేది ముఖ్యం కాదని ఎంతమంది హృదయాల్లో నిలిచామనేది ముఖ్యమన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హైమద్‌పాష,ప్రతినిధులు రావుల కిషన్‌రెడ్డి, మరళి,రహీం,మున్నా,మణి,వెంకటేష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్యపేట రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తు పనులు

చెన్నారావుపేట, మే 15, (ప్రభాతవార్త)



మండలం లోని పాపయ్యపేట ప్రధాన రహదారికి బుధవారం మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈ ప్రధాన రహదారి పలు చోట్ల గుంతలు పడి అధ్వానంగా మారిపోయింది. తిమ్మరాయినిపహాడ్ గ్రామం శత వసంతాల వేడుకలు నిర్వహిస్తుంది. ఈ మేరకు గ్రామస్తులు ప్రయాణికుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజు ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టారు. గుంతలు పడిన చోట మట్టి పోసి చదును చేశారు. కాగా ఇట్టి రోడ్డును విస్తరించి శాశ్వత నిర్మాణ పనులు చేయాలని పలువురు కోరుతున్నారు.


## భార్య మృతి కేసులో భర్తకు జీవితఖైదు

చెన్నారావుపేట, మే 15, (ప్రభాతవార్త)

కట్టుకున్న భార్య మృతిచెందిన కేసులో ప్రధాన నిందితుడైన భర్తకు జీవిత ఖైదు పడినట్లు ఎస్ఐ గూడ అరుణ్ తెలిపారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామశివారు లచ్చినాయక్‌తండాలో 2016సంవత్సరంలో తండాకు చెందిన మాలోతు రవి కట్టుకున్న భార్య రమను వరకట్నం వేదింపులకు గురి చేసి తీవ్రంగా కొట్టాడన్నారు. తీవ్ర గాయాలైన రమ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిందన్నారు. ఇందుకు కారకుడు భర్త రవి అంటూ మృతురాలి తండ్రి కొత్తగూడెం మండలం ఓటాయి గ్రామానికి చెందిన భూక్య జమ్లు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. ఇట్టి కేసు వరంగల్‌లోని 1 ఎడిషనల్ డిస్ట్రిక్ సెషన్ కోర్టులో జడ్జి ప్రేమలత సమక్షంలో కేసు వాదోపవాదాలు జరిగాయన్నారు. సాక్షాదారాలను పరిశీలించగా భార్య మృతికి భర్త రవి కారణమంటూ నిర్ధారణ అయిందన్నారు. దీంతో నిందితుడు రవికి కోర్టు జీవిత ఖైదిగా తీర్పు వెలువరించడం జరిగిందన్నారు. కాగా భార్య హత్య కేసులో భర్తకు జైలు శిక్ష పండటం తండాలో చర్చనీయాంశంగా మారింది. తీర్పు అనంతరం నిందితున్ని ఖమ్మం జైలుకు తరళించడం జరిగిందన్నారు.

## తెలుగు ప్రేక్షకులకు తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ ఊహించని షాక్

(ప్రభాతవార్త)ప్రతినిధి-హన్మకొండ:



తెలుగు ప్రేక్షకులకు తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ ఊహించని షాక్ ఇచ్చింది.తెలంగాణ రాష్ట్రంలో 10రోజులపాటు థియేటర్లు బంద్ కానున్నాయి.ఆక్యుపెన్సీ తక్కువ ఉండటంతో తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు తాత్కాలిక విరామం ప్రకటించాయి.శుక్రవారం నుంచి 10 రోజులపాటు షోలు వేయవద్దని తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది.ఎన్నికలు అలాగే ఇతర కారణాలతో ఇటీవల పెద్ద సినిమాలు రిలీజ్ కావడం లేదు.దీంతో సినిమా హాళ్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. నగరాలతో పోలిస్తే పట్టణాలు అలాగే మండలాలలో ఇది మరింత దారుణంగా ఉందంటూ తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

## అనారోగ్య బాధితురాలికి మీకోసం మేమున్నాం టీం ఆర్థిక సహాయం

చర్ల, (ప్రభాతవార్త) :



చర్ల మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మజ్జారి నాగేశ్వరరావు కుమార్తె కుమారి ఆరోగ్యంతో బాధతుండగా విషయం తెలుసుకున్న మీ కోసం మేమున్నాం టీం రూ.12వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం శేషెట్టి సాంబశివరావు, చింతా నాగబాబుల చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా టీం సభ్యులు మాట్లాడుతూ .. ఆర్థిక వితరణలు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచపోతాయని, ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ కూడా ముందుకొచ్చితమ వంతు సహకరించాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో ముమ్మనేని అరవింద్, పరిటాల రమణ, దొడ్డ ప్రభుదాస్, కొంగూరు నర్సింహారావు, దొడ్డి తాతారావు, తాండవ రాయుడు, కొమరవరపు రవి, దొడ్డి సూరిబాబు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగతనం కేసులో ఒకరికి జైలుశిక్ష, జరిమాన

మరిపెడ,మే15,(ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా మచిలీపట్నం శివారు పాతరామన్నపేట గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు జరిమాన విధించారని మరిపెడ ఎస్సై తాహెర్‌బాబా తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో వివరాలు తెలుపుతూ 2023సంవత్సరంలో మరిపెడ బంగ్లాకు చెందిన షేక్ సలీం ఈద్గాబజార్‌లో తన ఇంటి ముందు ద్విచక్ర వాహనం పెట్టి పడుకొని తెల్లవారి లేచి చూసే సరికి బైక్ కనపడకపోవడంతో మరిపెడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్సై పవన్‌కుమార్ కేసు నమోదు చేశారు. కేసు విచారణ అనంతరం చార్జ్‌షీట్ దాఖలు చేసి కోర్టులో సాక్ష్యాదారాలు ప్రవేశపెట్టి పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్ ఆనంద్ వాదించగా కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత బైక్ దొంగతనానికి పాల్పడ్డ రెంటల నాగేంద్రబాబుకి ఒక సంవత్సరం జైలుశిక్షతో పాటు 500జరిమానా విదిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా కోర్టు కానిస్టేబుల్ నారాయణను తొర్రూరు డీఎస్పి సురేష్, సిఐ హతిరాం, ఎస్సై తాహెర్‌బాబాలు అభినందించినట్లు తెలిపారు.

## గొడవకు సంబంధించిన కేసులో ముగ్గురికి 2సం॥ జైలుశిక్ష

మహబూబాబాద్,మే15,(ప్రభాతవార్త)

మున్సిపాలిటి పరిధిలోని భట్టు అంజయ్య కాలనీకి చెందిన గొడవలకు సంబంధించిన కేసులో ముగ్గురు వ్యక్తులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం 21/12/2020 నాడు భట్టు అంజయ్య కాలనీలో కొంతమంది వ్యక్తులు గొడవలు పడగా గొడవల్లో గాయపడ్డ దారంగుల సురేష్ ఫిర్యాదు మేరకు అప్పటి టౌన్ ఎస్సై అరుణ్‌కుమార్ ముగ్గురు వ్యక్తులైన నల్ల యాకయ్య, బమ్మెరబోయిన సంపత్, పూజ ఉపేందర్‌లపై కేసు నమోదు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 13మంది సాక్ష్యుల వివరణలు విన్న జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సురేష్ ఒక్కొక్కరికి రెండు సంవత్సరాల జైలుశిక్షతో పాటు 3400జరిమానా విధించినట్లు తెలిపారు.

## ట్రాన్స్‌జెండర్‌లకు ప్రత్యేక ఓపి గది

మహబూబాబాద్,మే15,(ప్రభాతవార్త)



జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ట్రాన్స్‌జెండర్‌లకు ప్రత్యేకంగా ఓపి గదిని ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో రూమ్ నెంబర్ 15లో ట్రాన్స్‌జెండర్‌లకు ఓపి గదిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనిని జిల్లాలో ఉన్న ట్రాన్స్‌జెండర్‌లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కేయూ అడ్మిషన్‌ల డైరెక్టరేట్ సంయుక్త సంచాలకులుగా డా.భిక్షపతి

యూనివర్సిటీ కేయూ, మే 15 (ప్రభాతవార్త) :



కేయూ అడ్మిషన్‌ల డైరెక్టరేట్ సంయుక్త సంచాలకులుగా హిస్టరీ విభాగ ఒప్పంద అధ్యాపకులు డా. భిక్షపతిని నియమిస్తు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా డాక్టర్ భిక్షపతిని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## అధైర్య పడవద్దు..అండగా మేమున్నాం

**-మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ**

*మల్హార్‌రావు, మే 15, ప్రభాతవార్త*



మండలంలోని పాత రుద్రారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన జాడీ పోచమ్మ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుమారుడు జాడీ మహేష్‌ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతరాలి ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. పరామర్శలో గ్రామశాఖ అధ్యక్షుడు చంద్రగిరి సంపత్, మొతుకు మహేష్, వేముల చంద్రమోహన్, చిగురు సది, పడగల లింగయ్య, దుద్దిల్ల సత్యం, సభవట్ కిషన్, కంబాల శంకర్, జాడీ సమ్మయ్య, జాడి బాలరాజు, తదితరులు ఉన్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

*గణపురం, మే 15, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల, జూనియర్ ఖళాశ్యాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని ప్రిన్సిపాల్ సుమన్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీ లోగా దగ్గరలోని మీసేవా కేంద్రంలో సంబంధిత వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. ప్రతి గ్రూపులో 40సీట్లు, బాలికలకు పరిమిత సంఖ్యలో ఉచిత హాస్టల్ సదుపాయం ఉంటుందని ప్రిన్సిపాల్ సుమన్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థినీ, విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ప్రమాదవశాత్తు గీతా కార్మికుడికి గాయాలు

*భూపాలపల్లి రూరల్, మే 15, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో గీత కార్మికుడు బుర్ర శంకర్(43) అనే వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..గీతా కార్మికుడు రోజువారి వృత్తిలో భాగంగా బుధవారం తెల్లవారుజామున తాడిచెట్టు గీస్తుండగా తాడిచెట్టు పైనుండి కింద పడిపోయి తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే అతనిని స్థానికులు భూపాలపల్లిలోని ప్రయివేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. గీతా కార్మికునికి భార్య, కుమారుడు, ఒక కూతురు ఉన్నట్లు తెలిసింది. ప్రమాదవశాత్తు గాయపడ్డ గీత కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీతా కార్మికులు కోరారు.

## నూతన హాస్టల్ డైరెక్టర్‌గా పదవీబాధ్యతలు స్వీకరించిన ప్రొ.సమ్మయ్య

*యూనివర్శిటీ కేయూ, మే 15 ప్రభాతవార్త :*

కేయూ హాస్టల్ డైరెక్టర్‌గా ఫార్మసీ కళాశాల ఆచార్య డీన్ గాదె సమ్మయ్య బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సమ్మయ్య గతంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ హెడ్‌గా, బీఓఎస్ చైర్మన్‌గా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. హాస్టల్ డైరెక్టర్‌గా నియమితులైన ఆచార్య సమ్మయ్యకు డాక్టర్ ఎల్‌పి.రాజ్‌కుమార్, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ రాజకుమార్, డాక్టర్ బ్రహ్మయ్య, డా.సురేష్, డా.మధుకర్‌రావు, డా.రామచందర్, డా.రాధిక, డా.ఉషాకిరణ్మయి, స్వప్న, లక్ష్మీ, అన్ని హాస్టల్స్ కేర్‌టేకర్స్, హాస్టల్ ఆఫీస్ సిబ్బంది రజిత, భాస్కర్, చిరంజీవి, నవీన్ తదితరులు అభినందనలు తెలిపారు.



## ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

*యూనివర్శిటీ కేయూ, మే 15 ప్రభాతవార్త :*



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి సంవత్సరం, రెండవ సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా పరీక్షలను కళాశాల ప్రొ.సుంకరి జ్యోతి సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బుధవారం నుంచి జూన్ 1వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహించబడుతాయని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టినట్లు, ముఖ్యంగా ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని కరెంటు, మంచినీటి వసతి కల్పిస్తున్నామని విద్యార్థులు 8.30గంటల కల్లా కళాశాలకు చేరుకోవాలని ప్రొ.జ్యోతి తెలిపారు.

## న్యాక్ గ్రేడింగ్‌లో క్రియాశీల పాత్ర వహించిన విశ్వవిద్యాలయ బిల్డింగ్ డివిజన్

**-కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

*యూనివర్శిటీ కేయూ, మే 15 ప్రభాతవార్త :*



విశ్వవిద్యాలయ బిల్డింగ్ డివిజన్ న్యాక్ గ్రేడింగ్‌లో క్రియాశీల పాత్ర వహించిందని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. బుధవారం విశ్వవిద్యాలయ బిల్డింగ్ డివిజన్‌లో అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి అధ్యక్షతన వైస్‌ఛాన్సాలర్‌గా పదవీ బాధ్యతల ముగింపు వస్తున్నా నేపథ్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సన్మానం స్వీకరించ స్టాఫ్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరి కృషి ఉంటుందని, సమిష్టిగా ఉడి ముందుకు పోవాలన్నారు. ప్రభుత్వ రంగ యూనివర్శిటీలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. నిర్మాణాలు కూడా చేపట్టినట్లు, పార్ట్‌టైం, కాంట్రాక్టు బోధనా సిబ్బంది, బోధనేతర ఉద్యోగులకు వేతనాల పెంపు కూడా జరిగిందని తెలియచేశారు. న్యాక్‌గ్రేడింగ్ సమయంలో ఎన్నో అడ్డంకులు వచ్చాయని, వాటిని అన్నింటిని సమిష్టిగా ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్‌ను బిల్డింగ్ డివిజన్ సిబ్బంది శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య ఆర్.మల్లికార్జున్‌రెడ్డి, దూర విద్య సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం, ఇంజనీర్‌లు పి.రామయ్య, జి.భవాని ప్రసాద్, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, ఆడిట్ ఆఫీసర్ లింగంపల్లి రాము, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కేయూ స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా డా.బి.నిరంజన్ శ్రీనివాస్

*యూనివర్శిటీ కేయూ, మే 15 ప్రభాతవార్త :*



కాకతీ య విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ అసిస్టెంట్ ప్రొఫె సర్ (కాంట్రాక్టు) డాక్టర్ బి.నిరంజన్ శ్రీనివాస్ కేయూ స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రిజిస్టర్ ఉత్తర్వులు జారీచేశారు. 22సంవత్స రాలుగా యూనివర్శిటీ అధ్యాపకులుగా వీరు పనిచేస్తున్నారు. ప్రస్తుతం సుబేదారి పీజీ కాలేజీలో విద్యాబోధన చేస్తున్నారు.




## అధైర్య పడకండి..పార్టీ అండగా ఉంటుంది

**-బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్**

**-మృతుల కుటుంబాలను పరామర్శా**

*మల్హార్‌రావు, మే 15, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన చల్ల చంద్రయ్య, మేనం బుచ్చయ్య, మునగాల సంపత్ రావు కుటుంబాలను బుధవారం బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ..మృత కుటుంబ సభ్యులు మనో ధైర్యంతో ఉండాలని, పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా కల్పించారు. పరామర్శలలో పిఏసిఎస్ ఛైర్మన్ చెప్యాల రామారావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్ రావు, ఎస్సీ సెల్ మండల నాయకుడు బూడిద సదానందం, నాయకులు మల్క రాజేశ్వరరావు, రావుల మొగిలి, తాండ్ర మల్లేష్, దేవరనేని రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పిడుగుపడి దుక్కిటెద్దు మృతి

**-ఆదుకోవాలని బాధిత రైతు వేడుకోలు**

*మల్హార్‌రావు, మే 15, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని చింతలకుంట చెరువు సమీపంలో పిడుగుపడి చొప్పరి మల్లయ్య అనే రైతుకు చెందిన దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సుమారు రూ.60వేల విలువ గల దుక్కిటెద్దు మృతి చెందడంతో బాధిత రైతు కన్నీరు మున్నీరుగా విలపించాడు. మరికొద్ది రోజుల్లో వ్యవసాయ పనులు మొదలయ్యే సమయంలో దుక్కిదున్నే ఎద్దు కరువైందని తెలిపాడు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతు మల్లయ్య వేడుకున్నాడు.

## హనుమాన్, ఎల్లమ్మ ఆలయాలకు మైక్ సెట్‌లు అందజేత

*గణపురం, మే 15, ప్రభాతవార్త*



మండలంని ధర్మరావు పేట రామంలోని హనుమాన్ దేవాలయం, ఎల్లమ్మ ఆలయాలకు హైదరాబాద్‌కు చెందిన సిద్దూరి సంపత్ రావు , శ్రీ ఉమా మహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ఆధ్వర్యంలో 2మైక్ సెట్లను అందజేశారు. అట్టి మైక్ సెట్లను ఎల్లమ్మ గుడి నిర్వాహకులు నారగాని ఎల్లస్వామి గౌడ్, హనుమాన్ దేవాలయం నిర్వాహకులు ఆకుల దామోదర్‌లకు మైక్ సెట్ అందజేసి సంపత్ రావుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బెనికి రాజేందర్, గడ్డం చందర్, ఆకుల మధు, రాజోజ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.